www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4   సంచిక -109   సోమవారం 3 ఆగస్టు 2026   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు 8 వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఘనంగా ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర

## అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

**కుటుంబ సమేతంగా తొలి బంగారు బోనం సమర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్**

**భారీగా తరలివచ్చిన భక్తజనం.. ముమ్మర ఏర్పాట్లు చేసిన యంత్రాంగం**

**దర్శించుకున్న పలువురు మంత్రులు, రాజకీయ ప్రముఖులు**

**జాతరలో ఏర్పాట్లపై జోగినుల ఆవేదన నేటి భవిష్యవాణికి ఏర్పాట్లు పూర్తి**

**బేగంపేట(ప్రజావినికిడి):**
సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మిగతా 2లో.



# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

## .. యువతకు ప్రధాని మోదీ పిలుపు

**వికసిత భారత్ సంకల్ప అభియాన్‌లో భాగంగా 'నశా ముక్త్ యువ' ప్రారంభం**

**మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలంటూ యువతకు ప్రధాని మోదీ పిలుపు**

**దేశవ్యాప్తంగా ప్రతి ఆదివారం క్రీడలు, అవగాహన కార్యక్రమాల నిర్వహణ**

**గతేడాది కాశీలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైనట్లు వెల్లడించిన ప్రధాని**

**ఢిల్లీ ఆగష్టు 2,(ప్రజావినికిడి):**
దేశ యువత మాదకద్రవ్యాల (డ్రగ్స్) మహమ్మారికి దూరంగా, శారీరకంగా, మానసికంగా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నప్పుడే 'వికసిత భారత్' సంకల్పం నెరవేరుతుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో నేటి తరం యువత చూపిస్తున్న నిబద్ధత, సామాజిక స్పృహ తన నమ్మకాన్ని మరింత బలపరిచాయని ఆయన ప్రశంసించారు.

మిగతా 2లో.





# యుద్ధానికి బ్రేక్..

**ఇరాన్‌తో ఒప్పందం కుదిరిందన్న ట్రంప్**

**ఇరాన్‌పై జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ప్రకటించిన ట్రంప్**

**ఇరాన్, పశ్చిమాసియా దేశాల విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయమన్న అధ్యక్షుడు**

**హర్మూజ్ జలసంధిని తెరవాలనేది ఒప్పందంలో కీలక షరతు**

**ఒప్పందానికి ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని వెల్లడి**

**అమెరికా దూకుడుగా వ్యవహరిస్తే తిప్పికొడతామని ఇరాన్ హెచ్చరిక**

ఇరాన్ విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనూహ్య ప్రకటన చేశారు. ఇరాన్‌పై వారాంతంలో జరపాల్సిన దాడులను రద్దు చేసుకున్నట్టు ఆదివారం వెల్లడించారు. ఇరాన్‌తో పాటు ఇతర పశ్చిమాసియా దేశాలు చేసిన విజ్ఞప్తి మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానని, ఓ ఒప్పందానికి

మిగతా 2లో.

# రాష్ట్రాలకు ఫండింగ్

## ఏపీకి 4,597, తెలంగాణకు 2,370 కోట్లు

**ముందే పన్నుల వాటా నిధులు.. కేంద్రం సర్పైజ్**

**అడగకుండానే లక్ష కోట్లకు పైగా విడుదల**

**ఉత్తరాదికి పెద్దమొత్తంలో దక్కిన నిధులవాటా**

**అత్యధికంగా యూపీకి 19,208, బీహారు 10,845 కోట్లు**




**ఢిల్లీ ఆగష్టు 2, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ఊహించని సర్ప్రైజ్ ఇచ్చింది. అభివృద్ధి పనుల వేగాన్ని పెంచడమేలక్ష్యంగా భారీ ఆర్థిక సాయాన్ని అందించింది. మామూలుగా ప్రతినెల ఇచ్చే పన్నుల వాటాతోసంబంధం లేకుండా, ఒకేసారి ఏకంగా 71,09,019 కోట్లను అడ్వాన్స్ వాయిదా రూపంలో రాష్ట్రాల ఖజానాలోకి జమ చేసింది. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన కేంద్ర పన్నుల వాటా నిధులురాష్ట్రాలకు అందుతాయి. అయితే, ఈసారి ఆగస్టు 10న ఇచ్చే రెగ్యులర్ నిధులకు అదనంగా, పదిరోజుల ముందే ఈ భారీ అడ్వాన్సు కేంద్రం రిలీజ్ చేసింది. రాష్ట్రాల్లో

మిగతా 2లో.

# సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

## రాహుల్ గాంధీకి కేటీఆర్ లేఖ



**హైదరాబాద్(ప్రజావినికిడి):**
ఇంజినీరింగ్ విద్యార్థులను, ఇంజినీర్లను క్రిమినల్ వేస్ట్ అన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ పార్లమెంట్ పక్ష నాయకులు రాహుల్ గాంధీకి లేఖ రాశారు.

మిగతా 2లో.



2లో.

# దేశంలో రుతుపవనాల వింత పోకడ..

**ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!**

**దేశంలో అసమానంగా విస్తరించిన రుతుపవనాలు**

**జాతీయ స్థాయిలో 11 శాతం వర్షపాత లోటు నమోదు**

**పశ్చిమ భారత్‌లో దట్టమైన మేఘాలు.. ఉత్తరాదిన నిర్మలమైన ఆకాశం**

**ఉపగ్రహ చిత్రాల ద్వారా రుతుపవనాల వ్యత్యాసాన్ని చూపిన ఐఎండీ**

**ఆగస్టు 3 నుంచి ఉత్తర భారతంలో వర్షాలు మెరుగుపడే అవకాశం**

# తక్కువ ధరకే బియ్యం..

**సామాన్యులకు ఊరటనిస్తూ ప్రభుత్వ బియ్యం అమ్మకాలు**

**విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్**

**రైతు బజార్లు, మిల్లుల్లో కేజీ రూ. 50, రూ. 52కే బియ్యం**

**త్వరలో కందిపప్పు, పామాయిల్ కూడా తక్కువ ధరకే**

2లో.



# హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

**హైడ్రాకు సంఘీభావం తెలుపుతూ నగరంలో పలు సంక్షేమ సంఘాల ర్యాలీలు**

**వరద కట్టడి, చెరువుల పరిరక్షణ చర్యలను స్వాగతించిన నగరవాసులు**

**రెండేళ్లలో రూ. 1.50 లక్షల కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడిందని ప్రశంసలు**

**సోషల్ మీడియా దుష్ప్రచారాన్ని ఖండిస్తూ.. హైడ్రాను కొనసాగించాలని డిమాండ్**

**హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌ను కొనసాగించాలని విజ్ఞప్తి**

2లో.



# వికసిత భారత్ కోసం డ్రగ్స్‌కు దూరం

**మొదటిపేజీ తరువాయి**
నేడు 'నశా ముక్త్ యువ ఫర్ వికసిత భారత్ సంకల్ప్ అభియాన్' కార్యక్రమాన్ని ప్రధాని వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ప్రారంభించి ప్రసంగించారు. దేశవ్యాప్తంగా యువతను ఏకతాటిపైకి తెచ్చి, మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. 'మై భారత్' వాలంటీర్ల నేతృత్వంలో ఇది ఒక ప్రజా భాగస్వామ్య (జన్ భాగీదారీ) ఉద్యమంగా రూపుదిద్దుకుంది. "మనం ఒక గొప్ప, ముఖ్యమైన సంకల్పం కోసం ఇక్కడ సమావేశమయ్యాం. ఈ కార్యక్రమం కేవలం ఒక వ్యక్తి, కుటుంబం లేదా సమాజం కోసం కాదు. ఇది దేశం కోసం. వికసిత భారత్ దిశగా దేశం అడుగులు వేస్తున్నప్పుడు, యువత డ్రగ్స్ సమస్యకు దూరంగా ఉండటం అత్యవసరం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.
ఈ సందర్భంగా కాశీతో ఈ కార్యక్రమానికి ఉన్న అనుబంధాన్ని ప్రధాని గుర్తుచేసుకున్నారు. "కాశీ ఎంపీగా, ఈ కార్యక్రమం గతేడాది పవిత్ర కాశీ క్షేత్రంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభం కావడం నాకు చాలా సంతోషాన్నిచ్చింది. దీనివల్ల ఈ కార్యక్రమానికి శాస్త్రీయ దృక్పథంతో పాటు ఆధ్యాత్మిక శక్తి, సాధువుల ఆశీస్సులు, సాంస్కృతిక వారసత్వం కూడా తోడయ్యాయి" అని ఆయన అన్నారు. 2025 జులైలో వారణాసిలో జరిగిన యూత్ స్పిరిచ్యువల్ సమ్మిట్‌లో దేశంలోని 125 ఆధ్యాత్మిక సంస్థలు ఐదేళ్ల రోడ్‌మ్యాప్‌తో 'కాశీ డిక్లరేషన్'ను ఆమోదించాయని, వారంతా లక్షలాది పౌరులకు సేవ చేస్తున్నారని మోదీ వివరించారు. యువతను దేశానికి 'అమృత తరం' (అమృత్ పీఢి)గా అభివర్ణించిన ప్రధాని.. "రాబోయే 20-25 ఏళ్లలో మీ జీవితాలకు మీరే దిశానిర్దేశం చేసుకుంటారు. 2047 నాటికి వికసిత భారత్ సంకల్పాన్ని సాకారం చేసేది మీరే. ఆ విజయాన్ని సంపూర్ణంగా ఆస్వాదించేది కూడా మీరే. దేశానికి మీ శక్తి, సృజనాత్మకత, ప్రతిభ ఎంతో అవసరం. కాబట్టి దేశం కోసం, మీ సొంత జీవితాల కోసం డ్రగ్స్‌కు దూరంగా ఉండండి" అని పిలుపునిచ్చారు.
ఈ ప్రచారంలో భాగంగా ప్రతి ఆదివారం దేశవ్యాప్తంగా క్రీడా కార్యక్రమాలు, వాకథాన్‌లు, ధ్యాన శిబిరాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. 'మాదకద్రవ్యాలకు దూరంగా ఉండే యువతే వికసిత భారత్‌కు అసలైన బలం' అనే సందేశాన్ని దేశంలోని ప్రతి యువకుడికి చేర్చడమే ఈ ఉద్యమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# యుద్ధానికి బ్రేక్..

**మొదటిపేజీ తరువాయి**
సంబంధించిన పరిమితులపై అంగీకారం కుదిరిందని ఆయన తెలిపారు. అయితే, ఈ ఒప్పందం వేగంగా ఖరారైతేనే దాడుల విరమణ కొనసాగుతుందని స్పష్టం చేశారు.'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ ఈ వివరాలు పంచుకున్నారు. త్వరలో కుదరబోయే ఒప్పందం ప్రకారం.. హార్మూజ్ జలసంధిని తక్షణమే, సంపూర్ణంగా తెరవడంతో పాటు, ఇరాన్ అణు ముప్పునకు ముగింపు పలకాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. "ఒప్పందం పరిమితులపై అంగీకారం కుదిరినందున, ఎటువంటి దాడికి పాల్పడవద్దని ఇరాన్, ఇతర పశ్చిమాసియా దేశాలు మమ్మల్ని కోరాయి. ఈ విజ్ఞప్తి ఆధారంగా, ప్రపంచ ప్రయోజనాల దృష్ట్యా దాడిని రద్దు చేసేందుకు అంగీకరించాను" అని ట్రంప్ తన పోస్ట్‌లో రాశారు.గత ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే ఈ ఒప్పందం పూర్తి చేసే ప్రయత్నంలో అమెరికాతో చేతులు కలిపేందుకు ఇజ్రాయెల్ కూడా అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, ఈ అంశంపై ఇజ్రాయెల్ నుంచి తక్షణమే ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.
మరోవైపు, అమెరికా ఎలాంటి సాహసోపేత చర్యలకు పాల్పడవద్దని టెహ్రాన్ ఈ వారాంతంలో తీవ్రంగా హెచ్చరించింది. ఇరాన్ లక్ష్యాలపై కొత్త దాడులు చేస్తామన్న ట్రంప్ బెదిరింపులను నిజం చేస్తే, నిర్ణయాత్మకంగా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. శనివారం టర్కీ, పాకిస్థాన్, సౌదీ అరేబియా ఉన్నతాధికారులతో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ వేర్వేరుగా ఫోన్‌లో మాట్లాడారు. అమెరికా 'అస్థిరపరిచే చర్యల' వల్ల కలిగే పరిణామాల గురించి ఆయన చర్చించారు. ఏదైనా దురాక్రమణకు పాల్పడితే గట్టిగా బదులిస్తామని స్పష్టం చేశారు. ఇదే సమయంలో, తమ దేశంలోని పలు కీలక కేంద్రాలపై ఇరాన్ ప్రయోగించిన డ్రోన్లను ధ్వంసం చేసినట్లు కువైట్ సైన్యం ప్రకటించింది.

# తక్కువ ధరకే బియ్యం..

## విజయవాడలో కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడఆగష్టు 2, ((ప్రజావినికిడి):**


రాష్ట్రంలోని సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పిస్తూ కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బహిరంగ మార్కెట్‌లో పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు, తక్కువ ధరకే నాణ్యమైన బియ్యాన్ని అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్రవ్యాప్తంగా 130 రైతు బజార్లు, 500 రైస్ మిల్లుల వద్ద ప్రత్యేక కౌంటర్ల ద్వారా సబ్సిడీ బియ్యం విక్రయాలను ఆదివారం ప్రారంభించింది. విజయవాడలోని ఏపీఐఐసీ రైతు బజార్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి, ప్రజలకు స్వయంగా బియ్యాన్ని అందజేశారు.ఈ పథకం కింద బీపీటీ సూపర్ ఫైన్ రకం బియ్యాన్ని కిలో రూ. 52కు, బీపీటీ రా రైస్‌ను కిలో రూ. 50కే విక్రయిస్తున్నారు. ఆధార్ కార్డు చూపించి ఒక వ్యక్తి 10 కిలోల వరకు బియ్యం కొనుగోలు చేయవచ్చు. బహిరంగ మార్కెట్‌లో రూ. 60 నుంచి రూ. 65 వరకు పలుకుతున్న ఈ రకం బియ్యాన్ని ప్రభుత్వం తక్కువ ధరకే అందుబాటులోకి తేవడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. "ప్రజలకు కష్టం రాకముందే వారిని ఆదుకునే ప్రభుత్వం మాది. మార్కెట్‌లో బియ్యం ధరలను సమీక్షించి, సామాన్యుడిపై భారం పడకుండా తక్కువ ధరకే బియ్యం అందించాలని నిర్ణయించాం. మా విజ్ఞప్తికి రైస్ మిల్లర్లు సానుకూలంగా స్పందించి సహకరించడం అభినందనీయం" అని తెలిపారు. భవిష్యత్తులో కందిపప్పు, పామాయిల్‌ను కూడా తక్కువ ధరలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన రావు, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ నూపుర్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, జనసేన నేత అమ్మిశెట్టి వాసు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో రుతుపవనాలవింత పోకడ..

## ఒకచోట కుండపోత, మరోచోట ఉక్కపోత!

**హైదరాబాద్ ఆగష్టు 2,(ప్రజావినికిడి):**
దేశంలో నైరుతి రుతుపవనాలు విస్తరించినప్పటికీ, వాటి గమనం అసమానంగా, బలహీనంగా కొనసాగుతోంది. ఒకవైపు కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు అనేక ప్రాంతాలు వర్షాల కోసం ఎదురుచూస్తున్నాయి. ఇప్పటికీ పలు ప్రాంతాల్లో వేడిమితో ఉక్కపోత పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఇప్పటివరకు 11 శాతం వర్షపాత లోటు నమోదైంది. ఈ పరిస్థితిని భారత వాతావరణ శాఖ (ఐఎండీ), ఇస్రో సంయుక్తంగా పంపిన ఇన్శాట్-3డీఎస్ ఉపగ్రహ చిత్రాలు స్పష్టంగా కళ్లకు కడుతున్నాయి.వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, జూన్ 4 నుంచి ఇప్పటివరకు దేశంలో 446.3 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతానికి బదులుగా కేవలం 395.5 మిల్లీమీటర్ల వర్షపాతమే నమోదైంది. ఉపగ్రహ చిత్రాల్లో పశ్చిమ, మధ్య భారతదేశంపై దట్టమైన మేఘాలు ఆవరించి ఉండగా, గంగా-సింధు మైదాన ప్రాంతాలైన ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్‌లోని చాలా ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా కనిపిస్తోంది.ప్రస్తుతం గుజరాత్, దాని పరిసర ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న వాతావరణ వ్యవస్థ కారణంగా అక్కడ విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీనికి విరుద్ధంగా, వాయువ్య భారతదేశంలో రుతుపవనాల కదలికలు బలహీనంగా ఉన్నాయి. అయితే, రుతుపవన ద్రోణి ఉత్తరం వైపు కదిలే అవకాశం ఉండటంతో రాబోయే రోజుల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో పరిస్థితి మెరుగుపడొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.ఆదివారం (ఆగస్టు 2) నుంచి ఢిల్లీ, హర్యానా, పంజాబ్, యూపీల్లో తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉంది. ఆగస్టు 3 నుంచి 5 మధ్య వర్షాలు పుంజుకుని, 40 నుంచి 70 శాతం ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు (40-100 మి.మీ.) కురవొచ్చని తెలిపింది. మరోవైపు, దక్షిణ, మధ్య రాజస్థాన్‌లో ఆది, సోమవారాల్లో భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. మొత్తం మీద, కొన్ని పశ్చిమ ప్రాంతాలు వరదలతో సతమతమవుతుండగా, ఉత్తరాది ప్రాంతాలు విస్తారమైన వర్షాల కోసం ఇంకా ఎదురుచూస్తున్నాయి.

# సీఎం రేవంత్‌రెడ్డిపై చర్యలు తీసుకోండి

**మొదటిపేజీ తరువాయి**
సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించాల్సిన నైతిక, రాజకీయ బాధ్యత రాహుల్ గాంధీపై ఉందని లేఖలో గుర్తు చేశారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, నైతికత, యువతకు దక్కాల్సిన గౌరవం వంటి అంశాలపై మాట్లాడే అర్హత రాహుల్ కోల్పోయారని విమర్శించారు. భారతదేశ ఇంజినీర్లు ప్రపంచ కంపెనీలను నడుపుతూ అంతరిక్షంలోకి రాకెట్లను పంపుతూ దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నారని కొనియాడారు. అలాంటి వారిని క్రిమినల్ వేస్ట్ అనడమే కాంగ్రెస్ పార్టీ విధానమా? అంటూ ప్రశ్నించారు. రాహుల్ ఈ అంశంలో మౌనంగా ఉండటమంటే ఆ వ్యాఖ్యలను సమర్థించినట్లేనని కేటీఆర్ అన్నారు. రేవంత్ రెడ్డితో వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. యువతతో పెట్టుకుంటే ఏమైందో రాహుల్ గాంధీ నానమ్మ ఇందిరమ్మకు ఎమర్జెన్సీ సమయంలో, తెలంగాణ ఉద్యమ సమయంలో యూపీఏకు తెలుసని ప్రస్తావించారు. యువత తలుచుకుంటే ఏదైనా సాధ్యమేననే విషయం గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ యువతను మభ్యపెట్టిన రాహుల్ గాంధీకి తన నైతిక బాధ్యతను గుర్తు చేయడానికే ఈ లేఖ రాస్తున్నానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ హామీల పేరుతో మోసపోయిన యువత సరైన సమయంలో తగిన సమాధానం చెబుతుందని కేటీఆర్ హెచ్చరించారు.

# రాష్ట్రాలకు ఫండింగ్

**మొదటిపేజీ తరువాయి**
మౌలిక సదుపాయాల కల్పన,రోడ్లు, ప్రాజెక్టులు వంటి 'క్యాపిటల్ ఎక్స్ పెండిచర్' పనులను వేగవంతం చేయడానికే ఈ ముందస్తుపంపిణీ చేపట్టినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. చేతిలో సరిపడా నిధులు ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి పనుల్లో మరింత అగ్రెసివ్గా ముందుకెళ్తాయని కేంద్రం భావిస్తోంది.

**యూపీకి అత్యధిక నిధులు!**
కేంద్రం విడుదల చేసిన మొత్తంలో జనాభా, ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం అత్యధిక లబ్ధి పొందిన రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. యూపీకి అత్యధికంగా 3 19,208 కోట్లు దక్కాయి. ఆ తర్వాత స్థానాల్లో బిహార్కు 10,845 కోట్లు, మధ్యప్రదేశ్ ప్రభుత్వానికి 78,010 కోట్లు కేటాయించారు. అలాగే పశ్చిమ బెంగాల్ కు 37,866 కోట్లు, మహారాష్ట్రకు 37,022 కోట్లు లభించాయి.
ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు..
దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర నిధుల కేటాయింపు భారీగానే జరిగింది. ఆంధ్రప్రదేశ్కు 4,597 కోట్లు దక్కగా, తెలంగాణ రాష్ట్రానికి 2,370 కోట్లు కేటాయించారు. కర్ణాటకకు 4,504 కోట్లు, తమిళనాడుకు 4,466 కోట్లు అందాయి.
రాజస్థాన్ ఖాతాలో 76,460 కోట్లు, ఒడిశాకు 4,819 కోట్లు జమయ్యాయి. చిన్న రాష్ట్రాల విషయానికొస్తే సిక్కింకు 7365 కోట్లు, గోవాకు 398 కోట్లు, నాగాలాండ్కు 3524 కోట్లు కేటాయించారు.

**ఏమిటీ ట్యాక్స్ డెవల్యూషన్ ?**
దేశంలో కేంద్ర ప్రభుత్వం సేకరించే వివిధ రకాల పన్నుల ద్వారా వచ్చే ఆదాయంలో ఒక నిర్దిష్ట శాతాన్ని రాష్ట్రాలకు పంచాల్సి ఉంటుంది. దీనినే ఆర్థిక భాషలో 'ట్యాక్స్ డెవల్యూషన్' అంటారు.
ఫైనాన్స్ కమీషన్ నిర్దేశించిన ఫార్ములా ఆధారంగా ఏ రాష్ట్రానికి ఎంత ఇవ్వాలో లెక్కిస్తారు. రాష్ట్రాలు తమ సొంత బడ్జెట్ నిర్వహణకు, ప్రజారోగ్య, సంక్షేమ పథకాలను నిరంతరాయంగా అమలు చేయడానికి ఈ నిధులే ప్రాణాధారం. కాగా, ఆగస్టు 10న యథావిధిగా ఇచ్చే క్రమబద్ధమైన నెలవారీ పన్నుల వాటాను కేంద్రం వేరేగా విడుదల చేయనుంది. ఒకే నెలలో రెండుసార్లు నిధులు అందుతుండటంతో రాష్ట్రాల ఆర్థిక ఇబ్బందులు చాలావరకు తొలగిపోనున్నాయి.

# హైడ్రాకు వెల్లువెత్తిన ప్రజా మద్దతు..

**హైదరాబాద్ ఆగష్టు 2,(ప్రజావినికిడి):**
హైదరాబాద్ నగరంలో వరద నివారణ, చెరువుల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'హైడ్రా'కు ప్రజా మద్దతు వెల్లువెత్తింది. ప్రభుత్వ నిర్ణయానికి మద్దతుగా, హైడ్రా పనితీరును ప్రశంసిస్తూ నగరంలోని పలు కాలనీల సంక్షేమ సంఘాలు ఆదివారం భారీ ర్యాలీలు నిర్వహించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేస్తూ, హైడ్రా కమిషనర్‌కు సంఘీభావం ప్రకటించాయి.అమీర్‌పేట, మధురానగర్, శ్రీనివాసనగర్ పరిసర ప్రాంతాల్లో శ్రీనివాస నగర్ వెస్ట్, వెంగల్ రావు నగర్, మధుర నగర్ సహా పదుల సంఖ్యలో కాలనీ సంక్షేమ సంఘాలు ఈ ర్యాలీలలో పాల్గొన్నాయి. హైడ్రాపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ, ప్రభుత్వానికి తమ మద్దతును వీడియోల రూపంలో పంపించాయి. గత రెండేళ్లలో హైడ్రా సాధించిన విజయాలే ఈ మద్దతుకు కారణమని సంఘాల ప్రతినిధులు తెలిపారు. సుమారు 3325 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి కాపాడటంతో పాటు, రూ. 1.50 లక్షల కోట్ల విలువైన ఆస్తులను పరిరక్షించిందని వారు ప్రశంసించారు. రెండు విడతల్లో 20 చెరువులను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో వరద ముప్పును శాశ్వతంగా తొలగించడాన్ని నగర ప్రజలు కళ్లారా చూస్తున్నారని పేర్కొన్నారు.ఒకప్పుడు 5 సెంటీమీటర్ల వర్షానికే అమీర్‌పేట, పరిసర ప్రాంతాలు నీట మునిగేవని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో హైడ్రా రంగంలోకి దిగిందని స్థానికులు గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ, జలమండలి, ఇరిగేషన్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ వారం రోజుల్లోనే వరద సమస్యను పరిష్కరించిందని కొనియాడారు.
కొంతమంది కబ్జాదారులు, వారికి సహకరించే నాయకులు తమ ఆటలు సాగకపోవడంతోనే సోషల్ మీడియాలో హైడ్రాపై బురద చల్లుతున్నారని వారు ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, ఎట్టి పరిస్థితుల్లోనూ హైడ్రాను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. కమిషనర్ ఏవీ రంగనాథ్ నేతృత్వంలోనే ఈ కార్యక్రమాలు కొనసాగాలని నినాదాలు చేశారు.ఇటీవల, హైడ్రా కమిషనర్ గా ఏవీ రంగనాథ్ ను తొలగించాలంటూ తెలంగాణ హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో, నేటి ప్రజా ర్యాలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఘనంగా మహంకాళి బోనాల జాతర

**మొదటిపేజీ తరువాయి**
రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, అనసూయ (సీతక్క) అమ్మవారికి బంగారు బోనం సమర్పించారు. అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఈవో గుత్తా మనోహర్ రెడ్డి ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో సీఎంకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎం రేవంత్ రెడ్డికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం పలికారు.

**తొలి బంగారు బోనం సమర్పించిన మంత్రి పొన్నం**
అంతకుముందు ఉదయం 4.05 గంటలకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ కుటుంబ సమేతంగా విచ్చేసి అమ్మవారికి తొలి బంగారు బోనంతో పాటు ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

**ఆలయానికి ప్రముఖుల తాకిడి**
బోనాల జాతర సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ఎంపీ ఈటల రాజేందర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, మల్లారెడ్డి,



కాలేరు వెంకటేష్, మర్రి రాజశేఖర్ రెడ్డి, శ్రీ గణేష్, నవీన్ యాదవ్, సాంస్కృతిక సారథి చైర్మెన్ వెన్నెల, సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్, సనత్‌నగర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి కోట నీలిమ, సీపీ సజ్జనార్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల తదితరులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అమెరికా కాన్సుల్ జనరల్ లారా ఈ.విలియమ్స్, హీరోయిన్ వైష్ణవి అమ్మవారికి బోనం సమర్పించి.. ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**అధికారుల నిరంతర పర్యవేక్షణ**
భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికార యంత్రాంగం సకల ఏర్పాట్లు చేసింది. దేవాలయ చైర్మెన్ రామేశ్వర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, సికింద్రాబాద్ ఆర్డీవో సాయిరాం, ఈవో మనోహర్ రెడ్డితో పాటు జీహెచ్ఎంసీ, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ, మెడికల్, ఫైర్, విద్యుత్, పోలీస్ శాఖల అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఆలయ పరిసరాల్లో ఉచిత వైద్య శిబిరాలు, మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఎ లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఫైర్ ఇంజన్లు, అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు.

**బోనాల్లో అపశృతి.. జోగినుల కన్నీటి ఆవేదన!**
సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతరలో ఏర్పాట్ల లోపం, రద్దీ నియంత్రణ రాహిత్యంపై జోగినులు, శివసత్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మవారికి అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించేందుకు వచ్చిన తమకు ఆలయ యంత్రాంగం, పోలీసుల నుంచి సరైన సహకారం అందలేదని జోగిని శ్యామలతో పాటు పలువురు జోగినులు కన్నీటిపర్యంత మయ్యారు. తరతరాలుగా సంప్రదాయబద్ధంగా అమ్మవా రికి బోనాలు సమర్పిస్తూ సేవలు అందిస్తున్న తమకు ఆలయం వద్ద కనీస గౌరవం, ప్రాధాన్యత ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రద్దీ ఎక్కువగా ఉండటం, తోపులాట జరగడంతో ఎంతో నిష్టతో నెత్తిన ఎత్తుకొచ్చిన బోనాలు కిందపడే పరిస్థితి వచ్చిందని తెలిపారు. అధికారులు కేవలం వీఐపీలకే ప్రాధాన్యత ఇస్తూ, భక్తితో వచ్చిన జోగినులను, భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని, ఇకనైనా ప్రభుత్వం స్పందించి, రాబోయే రోజుల్లో శివసత్తులకు, జోగినులకు సముచిత స్థానం కల్పించి, దర్శనానికి ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేయాలని కోరారు. సాధారణ క్యూలైన్‌లో వచ్చే భక్తులు, బోనాలతో వచ్చిన వారు సరైన సౌకర్యాలు లేవని అసహ నం వ్యక్తం చేశారు. అక్కడక్కడ పోలీసులు కొంత అత్యుత్సహం ప్రదర్శించారు. అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం నిర్వహించనున్న భవిష్యవాణి(రంగం) కార్యక్రమానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసింది.

# ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బ్లాక్ డే చేద్దాం

**ఆదివాసీ జాయింట్ యాక్షన్ కమిటీ(జెఏసి) -ఏజెన్సీ చట్టాల అమలుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చిన్న చూపు..**





**వాజేడు,ఆగష్టు 3,(ప్రజావినికిడి):**
ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని,ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) పేర్కొన్నారు. ఆదివారం ఆదివాసి సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆదివాసి సంఘాల నాయకులు హాజరై ముక్తకంఠంతో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని బ్లాక్ డేగా నిర్వహించాలని తీర్మానం చేయడం జరిగింది. సమావేశంలో తుడుం దెబ్బ జాతీయ నాయకులు యసం రాజు, గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి,ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కోర్స నర్సింహమూర్తి మాట్లాడుతూ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంత చట్టాలు అమలు విషయంలో చవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని,1/70 చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయకుండా అడ్డుపడుతున్నారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఏజెన్సీ ప్రాంతాలకు వలసలుగా గిరిజనేతరులు వస్తూ ఏజెన్సీ చట్టాలను తొలగించాలని,1700 మంది గిరిజనేతరులు కోర్టుని ఆశ్రయించడం అందులో ప్రధాన పాత్రలో వెంకటాపురం మండలానికి చెందిన అధికార పార్టీ వ్యక్తి ఉండడం విడ్డూరం అని అన్నారు.
మా ప్రాంతానికి వచ్చి మా ప్రాంత చట్టాలను తొలగించాలని ఎలా అడుగుతారని,
తల్లి పాలు తాగి రొమ్మును తన్నినట్టుగా ఉందన్నారు. అన్నారు.దీనికి అధికారి పార్టీలో ఉన్న ఆదివాసి ప్రజాప్రతినిధులు తీవ్రస్థాయిలో వ్యతిరేకించాలని, ఏజెన్సీ ప్రాంతా రిజర్వేషన్లు కూని చేసే విధంగా ఉందని,రేపు ఆదివాసి ప్రజా ప్రతినిధులకు రాజకీయ భవిష్యత్తు ఉండదని తెలిపారు.3 జీవోను కూడా పునర్దించి షెడ్యూల్ ఏరియాలో 100% రిజర్వేషన్ అడివాసికే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఆగస్టు 9న జరగబోయే ప్రపంచాదివాసి దినోత్సవానికి ఆదివాసి యువతీ, యువకులు, ఆదివాసి సంఘాలు, ఆదివాసి ఉద్యోగ సంఘాలు, ఆదివాసి మహిళా సంఘాలు, ఆదివాసి పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై భారీ ఎత్తున నిరసన కార్యక్రమం ప్రదర్శించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో జీఎస్పీ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఏఎన్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు చింత సోమరాజు, సిద్ధబోయిన సర్వేశ్వరరావు, బిక్షపతి,కనితి విజయ్,మండల నాయకులు కనితి వెంకటకృష్ణ, తురస చంటి, తెలంగాణ ఆదివాసి భూమిపుత్ర సంఘం నాయకులు ఉండం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులు పరిశీలించిన టిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
ప్రగతి నగర్ లోని 276 కాలనీలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ పనులను టిఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా డ్రైనేజీ పనులు అరకోరగా సాగుతూ పరిష్కారం దొరకలేదన్నారు.అధికారులు విధానాల వల్ల చెరువులు నీరు కాలనీలోకి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్టీఆర్ పార్కులో జెసిబి లతో మొక్కలను తొక్కించి వాకింగ్ ట్రాక్ ను పాడు చేశారని విమర్శించారు. డ్రైనేజీ వ్యవస్థ నత్త నడకన సాగుతుండడంతో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు గుంటల్లో నిలిచి పోవడం వల్ల దోమల బెడదతో ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన డ్రైనేజీ పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ పునరుద్ధరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు సాంబశివారెడ్డి మధుసూదన్ స్వామి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు .

## టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
నిజాంపేట సర్కిల్ 11 డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఈ నెల 9న నిర్వహించే బోనాలు పండుగ సందర్భంగా సీఎంసీ నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ ని బోనాల పండుగకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందించిన ఆలయ కమిటీ సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ రవికిరణ్ వాకలపూడి, మధుసూదన్,ప్రదీప్ పాల్గొన్నారు.



## మైసమ్మ తల్లి చల్లంగా చూడు

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్లోని మైసమ్మ దేవాలయంలో ఆషాడ బోనాలను పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్,ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు కోల శ్రీకాంత్ ముదిరాజ్,రవి, ఆలయ కమిటీ సభ్యులు నరసింహ ముదిరాజ్, వినోద్,రాముడు గౌడ్,మల్లేష్, గోపి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శాంభీపూర్ మహంకాళి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నకొలన్ హన్మంత్ రెడ్డి..




**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలోని శాంభీపూర్‌లో శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిలుగా పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో, శాంతిసమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పీసరి మహేందర్ రెడ్డి,డీసీసీ ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి,మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్,ఆర్కల విజయ్ గౌడ్, సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, నిజాంపేట్ సర్కిల్ ఇంచార్జ కొలన్ రాజశేఖర్, యాది రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, శాంభీపూర్ మహేందర్ యాదవ్,శంకర్, సత్తయ్య, హన్మంత్,సిరి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ సేవ ఫౌండేషన్ ఫర్ హ్యుమానిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య,రక్తదాన శిబిరం

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామం శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో అమ్మ సేవా ఫౌండేషన్ ఫర్ హ్యుమానిటీ (ఏఎస్ఎఫ్ హెచ్) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత రక్తదాన శిబిరం అలాగే ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని స్వయంగా రక్తదానం చేసి, అనంతరం ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణాలను కాపాడడంతో పాటు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ్ రెడ్డి.. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ సభ్యులు వై. చరిత్ కుమార్, కే.విగ్నేష్,విశాలి బెలే,సుజన్,డి.






అజయ్ యాదవ్, భార్గవ్,నవ్య, సాయి స్నేహిత్, రాహుల్ దాస్, అభినవ్ సాయి, రోహిత్,విజయ్, కృష్ణవేణి, మహేందర్,కీర్తి, వరుణ్,అభిషేక్, రేణుక,పావని, నల్ల నాగుల కృష్ణ,జ్ఞానేశ్వర్, కనకయ్య,డి. శ్రీనివాస్,వేణు, కుంట అర్జున్ ముదిరాజ్, అరుణ్ డాక్టర్, తులసి,సాయి రెడ్డి,మహేష్, శ్రావణ్,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏంటిఏఆర్ ఫిక్స్ టర్మ్ కార్మికులను పర్మనెంట్ చెయ్యాలి.

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్..**

**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
ఐడీపీఎల్ లోని ఏంటిఏఆర్ కంపెనీ ఫిక్స్ టర్మ్ కార్మికులు చేస్తున్న ధర్నా కార్యక్రమాన్ని సిపిఐ,ఏఐటీయూసీ జిల్లా నాయకులు సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏంటిఏఆర్ కంపెనీలో సుమారు 450 మంది కార్మికులు గత 10 సంవత్సరలుగా పనిచేస్తునప్పటికి వారిని పర్మనెంట్ చెయ్యకుండా కాంట్రాక్ట్ కార్మికుల్గా పరిగణించడం వల్ల వారికి జీతాలు చాలా తక్కువగా వస్తున్నాయని సుప్రీం కోర్టు చెప్పునటుగా సమాన పనికి సమాన వేతనం తీర్పును ఉల్లగించినట్టేనని కావున ఈ కంపెనీ నిర్దోషిగా ఉంటుందని అన్నారు.కంపెనీలో జరుగుతున్నా కంపెనీలో ఎవరు పట్టించుకోకపోవడం దారుణమని ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కార్మికుల పోరాటానికి సిపిఐ,ఏఐటీయూసీ గా పూర్తి మద్దతు ఉంటుందని ఈ అంశాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబాశివరావు కి తెలియచేసి వారికి మద్దతుగా నిలబడేలా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి,ఏఐటీయూసీ అధ్యక్షులుహరినాథరావు,జావీద్,జంబూ,సీఐటీయూనాయకులురమేష్,రాజశేఖర్,లక్ష్మణ్,అశోక్,లింగస్వామి లతో పాటు వందలాది మంది తదితరులు పాల్గొన్నారు.



## కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కాలర్షిప్ చెక్కుల పంపిణీ





**ఎల్బీనగర్,(ప్రజా వినికిడి):**
దిల్సుఖ్ నగర్ కమ్మ సేవా సంఘం అధ్యక్షులు కొల్లి నాగేంద్రరావు ఎస్వీ కృష్ణ ప్రసాద్ జనరల్ సెక్రెటరీ వడ్లమూడి మహారాజ్ చౌదరి ఉపాధ్యక్షులు వీరప్పనేని బాపినీడు కోణంకి వెంకట జగదీష్ కేఎల్ఎన్ చౌదరి నాగళ్ళశ్రీనివాసరావు విశ్వేశ్వర రావు సిహెచ్ సీతారామయ్య, సుబ్బారావు, శరత్ చౌదరీ, గుడె నరసింహారావు, గుడే హరిబాబు, శ్రీనివాస్ మూర్తి, చాగంటి మల్యాద్రి, కావూరి శ్రీనివాస్, మండవ చందు వీరితోపాటు తదితరులు పాల్గొనడం జరిగింది. విద్యార్థుల పేర్లు వారి వివరాలు
1.గురజాల నమిత్ కుమార్ 60000 ఎంబిబిఎస్ సురభి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ మిట్టపల్లి సిద్దిపేట్ 2. కోమటినేని త్రిలోక్య 70000 అగ్రికల్చర్ బీఎస్సీ మల్లారెడ్డి యూనివర్సిటీ 3.తూము కార్తికేయన్ 70000 బి ఎస్సీ కంప్యూటర్స్ స్కేలర్స్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు. 4 రాయపాటి లక్ష్మీ చేతు 70000 బీటెక్ మల్లారెడ్డి టెక్నికల్ క్యాంపస్ 1. ఉన్నం తుషార్ చౌదరి 70000 ఐఐటి గాంధీ నగర్ గుజరాత్ 2. ఉన్నం ప్రణతి 70000 ఐఐటీ జోద్పూర్ 1.తోట మేఘన (బి.సి) 60000 బీటెక్ స్ఫూర్తి ఇంజనీరింగ్ కాలేజ్ 1. రావులపల్లి సోమనాథ్ చౌదరి 70000 బీటెక్ సివిఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ 1. మదినేని లక్ష్మీ వెంకట శ్రీరామ్ 70000 బీటెక్ విజ్ఞాన యూనివర్సిటీ దేశ్ముఖ్ 2. రాయపాటి సత్య శ్రీ 70000 బీటెక్ ఎ సి ఇ ఇంజనీరింగ్ కాలేజ్ 3. ఉప్పులూరి హర్షిత 70000 బీటెక్ హెచ్ఐటి&ఎం మెడికల్ 4. కుసుమ పూడి జస్వంత్70000 బీటెక్ సతారా యూనివర్సిటీ తంజావూరు 5. గరిమెళ్ళ కుశాల్ 60100 బీటెక్ శ్రీ ఇందు కాలేజ్ 6. యార్లగడ్డ సుమీద 67000 బీటెక్ అనురాగ యూనివర్సిటీ 1. గుమ్మడి తపస్విని 65000 మరి లక్ష్మి రెడ్డి ఇన్స్టిట్యూట్ 2. నన్నపనేని భవ్యన్స 70000 బీటెక్ ప్లాక్ష్
పంజాబ్ 3. రేఖపల్లి సత్యమురళి(బి సి) 70000 బీటెక్ క్రైట్ కాకినాడ 4. కదిరి తనుశ్రీ (బి సి) బీటెక్ 59800సిద్ధార్థ ఇనిస్ట్యూట్ ఘట్కేసర్ 5. కనిగంటి శివ నాగ సాయి దత్తాత్రేయ 70000 బీటెక్ గీతాంజలి ఇంజనీరింగ్ కాలేజ్ 6. చిలుకూరి సాయి మనీష్ (బీ సీ) 70000 బీటెక్ ఎం వి ఎస్ ఆర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అందజేయడం జరిగింది.

## శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ అమ్మవారిని దర్శించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి..



**కుత్బుల్లాపూర్, (ప్రజావినికిడి):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ పరిధిలో శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ బోనాల ఉత్సవాల కార్యక్రమం నిర్వహించిన సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతిసమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు అమరం ముత్యం రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కుల మల్లేష్ యాదవ్, మైసిగారి శ్రీనివాస్,సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మాజీ సర్పంచ్ కావలి గణేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకుల ప్రేమ్ కుమార్ పటేల్, అకోడే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా
## పింగళి వెంకయ్య జయంతి వేడుకలు



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):** పింగళి వెంకయ్య చారిటబుల్ ట్రస్ట్ & స్మారక సంస్థ ఆధ్వర్యంలో ప్రధాన కార్యాలయం నందు శ్రీ పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ కోడూరు శ్రీదేవి సంస్థ చైర్పర్సన్ కోడూరు శ్యామల రావు ఆధ్వర్యంలో ఘనంగా పింగళి వెంకయ్య జయంతి వేడుకల సందర్భంగా పింగళి వెంకయ్య కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి చైర్మన్ కోడూరు శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి సంస్థ జనరల్ సెక్రెటరీ బంగారు ప్రశాంత్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. సంస్థ ఆహ్వాన మేరకు విచ్చేసిన జివిన్ కేశవ్ కేక్ కట్ చేశారు. బిజెపి నాయకుడు శేష సాయి మేడి సత్యనారాయణ టిఆర్ఎస్ సభ్యులు కరణం సురేష్, విజయ్ యాదవ్, కిరణ్,పాలగంటి లక్ష్మణ్,కర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా అనురాధ టీచర్ పదవీ విరమణ సన్మాన సభ



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్‌నగర్ పీఎస్ కుంటబడి క్రిస్టియన్ కాలనీ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన శ్రీమతి అనురాధ పదవీ విరమణ సన్మాన సభ ఈరోజు షాద్‌నగర్‌లోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిలయన్ జి.రవీందర్ రెడ్డి,శంకర్ రాథోడ్,శ్రీధర్ రెడ్డి,రామారావు,మహేందర్ రెడ్డి కౌన్సిలర్ వేణుగోపాల్ హాజరయ్యారు. కార్యక్రమ సమన్వయకర్తగా రిటైర్డ్ టీచర్ సురేష్ వ్యవహరించారు. ఈ సన్మాన సభలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు,బంధుమిత్రులు,అనురాధ కుటుంబ సభ్యులు,విద్యార్థులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమె విద్యాసేవలను కొనియాడుతూ ఘన సన్మానం నిర్వహించారు. సన్మాన సభలో పలువురు వక్తలు మాట్లాడి అనురాధ సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఉపాధ్యాయ వృత్తి ఒక ఉద్యోగం మాత్రమే కాదు, సమాజాన్ని తీర్చిదిద్దే మహత్తర బాధ్యత. గురువును దైవంతో సమానంగా భావించే భారతీయ సంస్కృతిలో ఉపాధ్యాయునికి అత్యున్నత స్థానం ఉంది. 'గురు బ్రహ్మ, గురు విష్ణు,గురు దేవో మహేశ్వరః' అనే భావన మన సంస్కృతికి పునాది. అనురాధ రెండు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ అనేక మంది విద్యార్థుల భవిష్యత్తును వెలిగించారు. ఆమె చేసిన విద్యాసేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంతో, ఆనందంతో,ఆత్మసంతృప్తితో నూతన జీవితాన్ని గడపాలని హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తున్నానుఅని అన్నారు. అనంతరం అనురాధని శాలువా,పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లు గంగిరెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం అనురాధ సహచరఉపాధ్యాయులు,ఆత్మీయ మిత్రులు,ఇంటర్‌మీడియట్ స్నేహితులు,శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# నర్సప్పగూడలో వైభవంగా మహంకాలమ్మ బోనాల మహోత్సవం
### హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామంలో మహంకాల్లమ్మ బోనాల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీక బోనాల పండుగని,తెలంగాణ రాష్ట్ర విశిష్ట సంస్కృతికి,ఆచార సాంప్రదాయాలకు అద్దం పడుతుందని ఆయన కొనియాడారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ సిద్ధయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్, కర్ణప్ప,శంకరయ్య,మల్లేష్, బంతరం క్రిష్ణ,గోపాల్,యాదయ్య, మహేందర్,సాయిలు, క్రిష్ణ,శ్రీనివాస్ బాలప్ప, రాములు, రాజు,యాదగిరి,కురుమ కులస్థులు,తదితరులు పాల్గొన్నారు.



# నిర్దవెళ్ళి, భైరఖాన్‌పల్లి బోనాల ఉత్సవాల్లో రవీందర్ యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు

**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
షాద్ నగర్ నియోజకవర్గంలోని కేశంపేట మండలం నిర్దవెల్లి, భైరఖాన్‌పల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏడాది ఇదే ఉత్సాహంతో గ్రామ ప్రజలు బోనాల ఉత్సవాలను నిర్వహించడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అమ్మవారి అనుగ్రహంతో రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, యువత తమ లక్ష్యాలను సాధించాలని, ప్రతి ఇంటా ఆనందం, అభివృద్ధి నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, లక్ష్మణ్ నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ అంజి రెడ్డి, మాజీ వైస్



ఎంపీపీ సురేందర్, ఎన్ఆర్ఐ నాయకులు వెంకట్ నారాయణరెడ్డి, సర్పంచులు శమంత యాదయ్య, వేణుగోపాల్, సులోచన శ్రీనివాస్,మాజీ సర్పంచులు యాదగిరి రావు, వెంకటయ్య, కృష్ణయ్య, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిర్మల్ రెడ్డి శ్రీనివాసులు, బీరప్ప,ఉప సర్పంచ్ ధన్ సింగ్ నాయక్, మాజీ ఉప సర్పంచులు మల్లయ్య,నరేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, నాయకులు ప్రేమ్ కుమార్ గౌడ్, సాజిద్,శివ కుమార్,గణేష్ గౌడ్,రంగయ్య, ఉమాపతి, రమేష్



నాయక్, వెంకటేష్,శేఖర్, రమేష్,శ్రీను, నరసింహా, వెంకటయ్య,బీర స్వామి, బాలస్వామి, మహేష్, లింగయ్య, జంగయ్య, మహేందర్, రాములు, ద్రోణాచారి,బాబు యాదవ్,ప్రకాష్, వెంకటేష్, యాదగిరి,రవి, మహేష్,రాజు, కృష్ణయ్య,అశోక్, చుక్క శ్రీను, శ్రీనివాస్, నందిగామ రాజు, గోపి రాము, మహేష్, నరేందర్,నగేష్, కార్తీక్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి, అనిల్,గ్రామ పెద్దలు,మహిళలు,యువత భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా
# హుండీ లెక్కింపు.. నిధుల తరలింపు..

**జులై 17న హుండీ డబ్బులు మీడియాకు ప్రకటించకుండా తరలింపు..**

**జహంగీర్ పీర్ దర్గాలో భారీ ఆర్థిక అక్రమాలు..**

**రెండేళ్లుగా టెండర్ ప్రక్రియ నిలిపివేతపై అనుమానాలు..**

**భక్తుల విరాళాల లెక్కలపై పారదర్శకత కోరుతున్న స్థానికులు..**

**దర్గా నిర్వహణపై నిర్లక్ష్యం చేస్తున్న కార్యనిర్వాహణాధికారి సత్తార్..**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ పుణ్యక్షేత్రంగా పేరొందిన హజరత్ జహంగీర్ పీర్ దర్గా (జేపీ దర్గా)లో ఆర్థిక వ్యవహారాలపై పలు ఆరోపణలు వెలువడుతున్నాయి. ముఖ్యంగా గత రెండేళ్లుగా దర్గా టెండర్ ప్రక్రియ నిర్వహించకపోవడం,ఇటీవల హుండీ లెక్కింపును ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్వహించారనే ప్రచారం స్థానికంగా చర్చనీయాంశమైంది.
స్థానికుల కథనం ప్రకారం,ప్రతి సంవత్సరం దర్గా టెండర్‌కు రూ. 2 కోట్లకు పైగా ధర పలుకుతుందని, అంతకుముందు ఒకసారి రూ. 1.80 కోట్లకు, గత ఏడాది రూ. 2.25 కోట్లకు పైగా టెండర్ వచ్చినట్లు చెబుతున్నారు. అయితే గత రెండేళ్లుగా టెండర్ నిర్వహించకుండా వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనే ఏడాదిన్నర వ్యవహారాలు కొనసాగుతున్నాయని ఆరోపిస్తున్నారు. హుండీ లెక్కింపుపై సందేహాలు స్థానికుల ఆరోపణల ప్రకారం,జులై 17న హుండీ లెక్కింపును మీడియా,దర్గా పెద్దలు లేదా స్థానిక ప్రజలకు సమాచారం ఇవ్వకుండా నిర్వహించారని చెబుతున్నారు. ఆరు నెలల కాలానికి హుండీలో భారీ మొత్తంలో విరాళాలు ఉండే అవకాశం ఉన్నప్పటికీ, మొత్తం ఎంత వచ్చింది,ఆ నిధులు ఎక్కడికి వెళ్లాయి అనే వివరాలు వెల్లడించలేదని ఆరోపిస్తున్నారు. దాదాపు కోటి రూపాయల వరకు నిధులు సమకూరినప్పటికీ ఎంత చూపించారనేది కార్య నిర్వహణ అధికారి సత్తార్ ఎవరికి చెప్పలేదు.

**పారదర్శకత కోరుతున్న భక్తులు**

భక్తుల విరాళాలతో కోట్ల రూపాయల ఆదాయం వచ్చే దర్గాలో నిధుల వినియోగంపై పూర్తి వివరాలు బహిరంగంగా ప్రకటించాలని స్థానికులు, భక్తులు కోరుతున్నారు. దర్గా అభివృద్ధి, నిధుల నిర్వహణలో పారదర్శకత ఉండాలని వారు డిమాండ్ చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వచ్చినప్పటి నుండి దర్గా పై పూర్తి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని కొందరు అంటున్నారు. దర్గా వ్యవహారాలను పూర్తిస్థాయిలో ఆయన సమీక్షించకపోవడం కూడా అక్రమాలకు తావిస్తుందని అంటున్నారు. దర్గా నిర్వహణ పట్ల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కొందరు స్థానిక నాయకుల మధ్య ఉన్న విభేదాలు తదితర గ్రూపులకు సంబంధించి మంచి భావన లేకపోవడంతో ఆయన కూడా దర్గా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నారని సమాచారం. తాజా ఆర్థిక అక్రమాలపై ఆయన కూడా ఇలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి. చాలాకాలంగా అయినా దర్గా నిర్వహణపై సమీక్ష నిర్వహించలేదు. కేవలం ఉర్సు అయినప్పుడు మాత్రమే ఆయన ప్రత్యక్షమవుతారని అపవాదు ఉంది.

**అధికారులపై ఆరోపణలు**

దర్గా కార్యనిర్వహణాధికారీ సత్తార్ తదితర సంబంధిత అధికారుల పనితీరుపై కూడా స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. దర్గా సమస్యలను పట్టించుకోవడం లేదని,నిధుల నిర్వహణపై స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు స్పందించాలని విజ్ఞప్తి దర్గా వ్యవహారాలపై ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి,టెండర్ ప్రక్రియ,హుండీ లెక్కలు,నిధుల వినియోగంపై పూర్తి వివరాలను ప్రజలకు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు. దాదాపు 6 నెలల కాలంలో కోటి రూపాయలకు పైగానే హుండీలు నిండి ఉంటాయని అయితే దీని పట్ల పారదర్శకత లేదనీ కొందరు స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత నెల 17న హుండీలను కొట్టి చప్పుడు కాకుండా తీసుకెళ్లిన స్థానిక అధికారి సహకారం పూర్తిస్థాయిలో ఉందని ఇందులో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని భక్తులు మీడియాకు సమాచారం అందిస్తున్నారు. మీడియాకు కూడా ఇలాంటి ప్రకటన జారీ చేయకపోవడం ఈ అనుమానాలకు తావిస్తోంది..

# బండోనిగుడలో హైమాక్స్ లైట్స్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..
### సొంత నిధులతో మూడు హైమాక్స్ లైట్స్ ఏర్పాటు..





**నందిగామ,(ప్రజావినికిడి):**
నందిగామ మండలం బండోనిగుడలో గ్రామంలో రెండు తుక్యా నాయక్ తండాలో ఒకటి మొత్తం మూడు హైమాక్స్ లైట్లను ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం రాత్రి నవీన్ రెడ్డి అధికారికంగా ప్రారంభించారు. ప్రభుత్వ నిధుల కోసం వేచి చూడకుండా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఆయన తన సొంత ఖర్చులతో మూడు హైమాక్స్ లైట్లను ఇక్కడ ఏర్పాటు చేయించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ మామిళ విట్టల్,బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,ఉపసర్పంచ్ మెగవత్ రాము నాయక్,నర్సపగూడ ఉపసర్పంచ్ సిద్దయ్య,మాజీ ఉపసర్పంచ్ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు బండ మల్లేష్,సాములయ్య,బండి మల్లేష్,జంగిలి కుమార్,బంటారం మల్లేష్ గౌడ్,అశోక్,గుండాల శ్రీను, బండోనిగూడ వార్డు సభ్యులు జలగూడెం శ్రీశైలం,బాగోల కుమార్,పట్నం రత్నం,జలగూడెం మహేందర్ గ్రామస్తులు బండ నరసింహ, ఇంటెంక అనంతయ్య, కసేరం మల్లేష్, పట్నం బలరాజ్, జెట్టా ఆర్.కె,మేగావత్ రవి,జె శ్రీనివాస్, అత్తిన బలరాజ్,బండ రవి,జెట్టా మహేందర్,బండ కుమార్,బండ మల్లేష్,బండ శివానంద్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం కోసం కాదు.. ప్రజల హక్కుల కోసం సీపీఐ పోరాటం..

### కూనంనేని సాంబశివరావు..




**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):**
ప్రజల సమస్యల పరిష్కారమే భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రాజకీయాల ప్రధాన లక్ష్యమని, అధికారాన్ని సాధించడం కోసం కాదని, ప్రజల హక్కులను కాపాడేందుకు నిరంతరం పోరాడటమే కమ్యూనిస్టు ఉద్యమ ధ్యేయమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబాశివరావు అన్నారు.దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం, విద్యా-వైద్య రంగాల ప్రైవేటీకరణ, కార్మిక-రైతు వ్యతిరేక విధానాల కారణంగా సామాన్య ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల తరఫున నిరంతరం పోరాడుతూ, వారి సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ సీపీఐ అని అన్నారు.ఈ నెల ఆగష్టు 6 నుండి 14 వరకు పార్టీ నిర్వహించే ప్రచార యాత్రలను అన్ని నియోజకవర్గంలో అన్ని డివిజన్లలో నిర్వహించాలని పిలుపునిచ్చారు.
అధికారంలో ఉన్నా,లేకున్నా ప్రజల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేయడం సీపీఐ సంప్రదాయమని తెలిపారు.ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలంటే ప్రజా ఉద్యమాలే అసలైన మార్గమని,అదే కమ్యూనిస్టు రాజకీయాల మూల సూత్రమని పేర్కొన్నారు. రానున్న కార్పొరేషన్ ఎన్నికలు ప్రజా సమస్యలను పరిష్కరించే ప్రజాప్రతినిధులను ఎన్నుకునే కీలక అవకాశమని కూనంనేని అన్నారు.ప్రజల మధ్య నిరంతరం పని చేసిన,సేవా దృక్పథం కలిగిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ఎన్నికల బరిలోకి దిగాలని ఆయన పిలుపునిచ్చారు. కాలనీలు, బస్తీలు,శ్రామిక వాడలు,పేద ప్రజల సమస్యలను తమ ఎన్నికల ఎజెండాగా తీసుకుని ప్రజల విశ్వాసాన్ని సంపాదించాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వియస్.బోస్. మాట్లాడుతూ కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ అభ్యర్థుల విజయంతో ప్రజల గొంతుక స్థానిక సంస్థల్లో బలపడుతుందని అవినీతి, అక్రమాలు,ప్రజా వ్యతిరేక పాలనకు అడ్డుకట్ట వేయవచ్చని అన్నారు. ప్రజలతో మమేకమై పనిచేసే కమ్యూనిస్టు నాయకత్వాన్ని గెలిపించి స్థానిక పాలనలో పారదర్శకత, ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయాన్ని బలోపేతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు దామోదర్ రెడ్డి, దర్మేంద్ర,స్వామి, లక్ష్మణ్,రచ్చ కిషన్,హరినాథ్ రావ్,నర్సింహా సత్యప్రసాద్, శ్రీనివాస్, హైమావతి, రవిచంద్ర, ప్రమీల, వెంకటాచారి, వెంకటరెడ్డి, అన్వార్, నరేంద్ర ప్రసాద్, యాదగిరి, నాగరాజు,మాధవి,లత, బాపిరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

# షాద్ నగర్ లో పోచమ్మమైసమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**షాద్ నగర్ లోని ఈశ్వర్ కాలనీ, సాయి బాలాజీ టౌన్‌షిప్, మల్లిఖార్జున కాలనీలలో ఘనంగా నిర్వహించిన శ్రీ పోచమ్మ,శ్రీ మైసమ్మ బోనాల ఉత్సవాలలో బీజేపీ నాయకులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,అమ్మవారి కృప నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు,సుభిక్షం కలగాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.బోనాల ఉత్సవాలు తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీక అని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను,భక్తి భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ,ప్యాట అశోక్,పత్రిక విలేఖరి మల్చలం రమేష్,మేడిగపెంటయ్య,ఉదయ్ గౌడ్,చౌల భాస్కర్,శ్రీశైలం,సాయి,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తోనే మాదిగల అభివృద్ధి




**హిమాయత్ నగర్,(ప్రజా వినికిడి):**
కాంగ్రెస్ తోనే మాదిగల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి దేవని సతీష్ మాదిగ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ మాదిగ ఉద్యమ కారుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సుప్రీం కోర్ట్ తీర్పు మేరకు దేశంలోనే మొట్ట మొదటి సారిగా సీఎం రేవంత్ రెడ్డి దళిత వర్గీకరణ చేయడం పై హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మాదిగలంతా రుణపడి ఉంటారని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యక్రమాన్ని ఇంటింటికి చేరవేయడం తమ లక్ష్యమన్నారు. గత ప్రభుత్వ హయాంలో మాదిగలను మోసం చేసిందని దుయ్యబట్టారు. రేవంత్ ప్రభుత్వంలో మాదిగలకు పెద్ద పీఠ వేసిందని తెలిపారు.అంతే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఏడుగురు మంత్రులను నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. మాదిగలంతా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కట్టుబడి ఉంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బడ్డా అల్లారం, రత్నయ్య, మంకాళి రాంచంద్రం,బొల్లె సైదులు,మోజెస్, దైద శ్యామసుందర్, మిద్దె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# 'నేను సైతం 2.0'లో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 78 సీసీటీవీల ప్రారంభం..









**నాగోల్, (ప్రజావినికిడి):** మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా నిర్వహిస్తున్న 'నేను సైతం 2.0' కార్యక్రమంలో భాగంగా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సహభావన అపార్ట్‌మెంట్స్,
సి బ్లాక్‌లో ఏర్పాటు చేసిన 78 సీసీటీవీ కెమెరాలను నాగోల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, ఎస్ఐ సూర్య ఆదివారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా అపార్ట్‌మెంట్ నివాసితులకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటం, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించడం, సీసీటీవీ కెమెరాలు నేరాల నియంత్రణలో పోషిస్తున్న కీలక పాత్రపై అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో నేరాల నియంత్రణతో పాటు భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహభావన అపార్ట్‌మెంట్స్ అధ్యక్షుడు చి. శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షురాలు బి.సంధ్యారాణి, ప్రధాన కార్యదర్శి అబిద్ హుస్సేన్, సలహాదారు జి. అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు 'రెడీ టూ సర్వ్' ఫౌండేషన్ అన్నదానం



**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):**బంజారాహిల్స్‌లో ఉన్న బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి వద్ద రెడీ టూ సర్వ్ ఫౌండేషన్, అమ్మ హెల్పింగ్ హాండ్స్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆస్పత్రి వద్ద చికిత్స కోసం వచ్చిన పేద రోగులు,వారి కుటుంబ సభ్యులు, అవసరమైన వారికి సుమారు 300 మందికి ఉచితంగా భోజనం పంపిణీ చేశారు.డాక్టర్ మధు విజయ్ తనయుడు చిన్నారి వసుమనాస్ కార్తికేయ జన్మదిన దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సేవా కార్యక్రమంలో పలువురు స్వచ్ఛందంగా వాలంటీర్లుగా పాల్గొని, స్వయంగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు, వాలంటీర్లు స్వచ్ఛందంగా సేవలందిస్తూ వందలాది మందికి ఆహారం అందించారు. సమాజంలో ఆకలితో బాధపడుతున్న వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.పేద ప్రజల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు.ఆస్పత్రుల వద్ద చికిత్స కోసం నిరీక్షించే పేద రోగులు,వారి కుటుంబ సభ్యులకు ఈ అన్నదానం ఎంతో ఉపయోగకరంగా మారిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.'రెడీ టూ సర్వ్'ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వాహకులు పెద్ది శంకర్ మాట్లాడుతూ, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలనుకునే దాతలు, స్వచ్ఛంద సేవకులు తమను సంప్రదించాలని కోరారు.సమాజ సేవలో మరింత మంది భాగస్వాములు కావడం ద్వారా అవసరమైన వారికి మరింత విస్తృతంగా సహాయం అందించగలమని ఆయన పేర్కొన్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థి మణిదీప్ రెడ్డి పార్థివదేహానికి నివాళులు అర్పించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ...





**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**ఫిన్లాండ్ దేశంలో అదృశ్యమై,ఆ తర్వాత హెల్సింకి సమీపంలోని సముద్రంలో శవమై లభ్యమైన హైదరాబాద్ బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ కు చెందిన 18 ఏళ్ల ఇంజనీరింగ్ విద్యార్థి మణిదీప్ రెడ్డి గుజ్జా పార్థివదేహానికి ఆదివారం మాజీ హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి నివాళులర్పించి అనంతరం అంతక్రియలలో పాల్గొనడం జరిగింది.

# ఏపీ, ఆస్ట్రేలియా మధ్య 4 కీలక ఒప్పందాలు

**ఐఐటీ తిరుపతిలో సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు**

**విద్యార్థుల మానసిక ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి**

**మంత్రి లోకేష్ ఆస్ట్రేలియా పర్యటన ఫలితంగా కుదిరిన ఎంవోయూలు**

**లోకేష్, ఆస్ట్రేలియా మంత్రి జూలియన్ హిల్ సమక్షంలో సంతకాలు**



**అమరావతి ఆగష్టు 2,(ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్, ఆస్ట్రేలియా మధ్య బంధం మరింత బలపడింది. క్లీన్ ఎనర్జీ, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, విద్య, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాల్లో సహకారాన్ని పెంచుకుంటూ ఇరుపక్షాలు నాలుగు వ్యూహాత్మక ఒప్పందాలు (ఎంవోయూలు) కుదుర్చుకున్నాయి. ఉండవల్లిలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, ఆస్ట్రేలియా అంతర్జాతీయ విద్య, అభివృద్ధి సహాయ మంత్రి జూలియన్ హిల్ హాజరయ్యారు. ఇటీవల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటన సందర్భంగా అక్కడి సంస్థలతో జరిపిన చర్చలు, ఏపీలో పెట్టుబడులకు ఇచ్చిన ఆహ్వానం ఫలితంగానే ఈ ఒప్పందాలు సాకారమయ్యాయి.

**1. ఐఐటీ తిరుపతిలో సోలార్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్**

మొదటి ఒప్పందం ప్రకారం, విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ ఎనర్జీ ట్రాన్సిషన్ (జశీజుజు), ఐఐటీ తిరుపతి, ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ కలిసి ఐఐటీ తిరుపతి ప్రాంగణంలో 'సోలార్ తయారీ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేయనున్నాయి. దీని ద్వారా ఏపీని సోలార్ తయారీ, పరిశోధన, ఆవిష్కరణలకు జాతీయ కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యం. ఈ సెంటర్‌లో అధునాతన సోలార్ పీవీ తయారీ, ప్యానెళ్ల రీసైక్లింగ్, సర్క్యులర్ ఎకానమీ వంటి అంశాలపై పరిశోధనలు జరుగుతాయి. సోలార్ సెల్ ఫిజిక్స్, మాన్యుఫ్యాక్చరింగ్, వాఫరింగ్ టెక్నాలజీస్ వంటి అంశాలపై కరిక్యులమ్, శిక్షణా కార్యక్రమాలను ఖచీూఔ రూపొందించి సహకారం అందిస్తుంది.

**2. సమ్మిళిత విద్య బలోపేతం కోసం**

రెండో ఒప్పందం సమ్మిళిత విద్యపై దృష్టి సారించింది. యూఎన్ఎస్‌డబ్ల్యూ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, ఏపీ సమగ్ర శిక్ష సంయుక్తంగా ఈ ఒప్పందంపై సంతకాలు చేశాయి. ఆటిజం, ఇతర న్యూరోడైవర్స్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు ఉపాధ్యాయుల సామర్థ్యాన్ని పెంచడం దీని ముఖ్య ఉద్దేశం. స్పెషల్ ఎడ్యుకేటర్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడంతో పాటు, రాష్ట్ర విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా వనరులను రూపొందిస్తారు.

**3. విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై పైలట్ ప్రాజెక్ట్**

మూడో ఒప్పందంలో భాగంగా ఏపీ ఉన్నత విద్యా మండలి, ఆస్ట్రేలియాకు చెందిన రీబౌండ్ డింపుల్ ప్రైవేట్ లిమిటెడ్ కలిసి రాష్ట్రంలోని ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పైలట్ ప్రాజెక్టు చేపట్టనున్నాయి. విద్యార్థుల మానసిక ఆరోగ్య పరిరక్షణే దీని లక్ష్యం. ప్రత్యేకంగా రూపొందించిన వేదిక ద్వారా విద్యార్థులు తమ గోప్యతకు భంగం కలగకుండా మానసిక ఆరోగ్య సలహాలు, వర్చువల్ కౌన్సెలింగ్ సేవలను పొందవచ్చు. ఈ పైలట్ ప్రాజెక్టును ఉచితంగా అమలు చేయనున్నారు.

**4. నైపుణ్యాభివృద్ధికి డీఎల్ఎస్‌తో భాగస్వామ్యం**

నాలుగో ఒప్పందం ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆస్ట్రేలియాకు చెందిన డైనమిక్ లెర్నింగ్ సర్వీసెస్ ) మధ్య కుదిరింది. వృత్తి విద్య, నైపుణ్యాభివృద్ధి, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం కోసం ఇరు సంస్థలు కలిసి పనిచేస్తాయి. పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణా కార్యక్రమాలను రూపొందించి, ప్రొఫెషనల్ సర్టిఫికేషన్ అందించడం దీని ప్రధాన లక్ష్యం.
ఈ ఒప్పందాలకు ముందు ఆస్ట్రేలియా ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. ఏపీలో ఉన్న అవకాశాలను సీఎం వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఐఐటీ తిరుపతి డైరెక్టర్ డా.సత్యనారాయణ్, చెన్నైలోని ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ సిలై జాకీ సహా పలువురు ఉన్నతాధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.





బోనాల పండుగ సందర్భంగా వనస్థలిపురం హుడా సాయి నగర్ కాలనీ నందు బోనం ఎత్తిన దృశ్యాలు..

ఎల్బీనగర్, (ప్రజావినికిడి):



# ఫరూక్ నగర్ లో బీరప్ప గుడి నిర్మాణానికి వేసిన పుట్టింగ్,పిల్లర్ల తొలగింపు..

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన బక్కని. -గుడులపై దాడులు దురదృష్టకరం..మాజీ ఎమ్మెల్యే..**

**దుర్ఘటనకు పాల్పడ్డ నిందితులను కఠినంగా శిక్షించాలి.. -మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు..**






**షాద్ నగర్,(ప్రజావినికిడి):** ఫరూక్ నగర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 364లో ఎన్నో ఏళ్ల తరబడి ఉన్నటువంటి బీరప్ప గుడి యొక్క నూతన నిర్మాణానికి సంబంధించి వేసిన పుట్టింగ్,కాలమ్ (పిల్లర్)లను చమన్లాల్ సురేష్ కుమార్ (సీఎస్కే) వెంచర్ నిర్వాహకులు మనిషి అయిన రోనాక్ అనే వ్యక్తి ఉద్దేశపూర్వకంగా బుడికి సంబంధించిన పిల్లర్స్ ను ధ్వంసం చేయడం పట్ల కురుమ కులస్తుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వెంచర్నిర్వాహకుల దాష్టికం..ఈ సందర్భంగా టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు మాట్లాడుతూ,ఈ మధ్యకాలంలో రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వెంచర్ యజమానులుపురాతనదేవాలయాలను,సమాధులను, చారిత్రక బావులను కూల్చి వేయడం దురదృష్టకరం ఇట్టి విషయంపై రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి చారిత్రక కట్టడాలను రాబోవు తరాల కోసం అన్యకరతం కాకుండా చూడాల్సిందిగా బక్కని హెచ్చరించారు.

**చారిత్రక బీరప్ప గుడి వివరాల్లోకి వెళితే..**

1983 వ సంవత్సరంలో ఫరూక్ నగర్ గ్రామానికి చెందిన సంఘపురం లింగమయ్య ఫరూక్ నగర్ శివారులో గల సర్వే నెంబర్ 364 లో 01-37గుంటల భూమిని ఫరూక్ నగర్ గ్రామానికి చెందిన సుదర్శన్ రావు భార్య సరోజినీ దేవి వద్ద కొనుగోలు చేసినట్లు, అంతకు ముందే ఆ భూమిలో వారి కుల దైవాలైన బీరప్ప గుడి,మహంకాలమ్మ గుడి,ఎల్లమ్మ గుడులున్నాయని,కొనుగోలు చేసినప్పటి నుండి ఆ భూములో తానే వ్యవసాయం చేసుకుంటున్నానని,ఆ తర్వాత 2009వ సంవత్సరంలో తన ఆర్థిక పరిస్థితులు బాగుగా లేనందువలన అట్టి భూమిని హైదరాబాద్ కు చెందినటువంటి సురేష్ కుమార్ అగర్వాల్ అనే వ్యక్తికి అమ్మినానని, అట్టి సమయంలోనే భూమిలో ఉన్నటువంటి గుడులకి అసౌకర్యము కలగ కూడదని మరియు వాటిని తొలగించకుండా ఉండేందుకు సురేష్ అగర్వాల్ తో మా కుల పెద్దలు అందరూ కలిసి మాట్లాడగా పురాతన గుడులకి ఎటువంటి ఇబ్బంది కలిగించనని వాటిని తొలగించనని, అట్టి వాటి యొక్క పునర్నిర్మాణమును నేనే చేయిస్తాను అని అందరూ పెద్దలు మరియు మధ్యవర్థుల సమక్షమములో నోటి మాట ద్వారా వాగ్దానము చేసినాడని, అయితే దాదాపు ఏడాది క్రితము అట్టి గుడులకి కుల పెద్దలందరి సమక్షములో పిల్లర్స్ గుంతలు తీసి కాలమ్స్ ని నిలబెట్టడము జరిగిందని, అట్టి విషయము తెలుసుకున్నటువంటి సీఎస్కే యజమాని ఆదేశాల మేరకు వాళ్ళ కార్యాలయ సిబ్బంది అయినటువంటి రోణక్ అలాగే ఇతర సిబ్బంది వచ్చి గుడుల యొక్క నిర్మాణ పనులను అడ్డుకున్నారని, ఇట్టి విషయంపై ప్రశ్నించగా మాకు ఒక పది రోజులకి గాను సమయము ఇవ్వండి అని అడిగి,వారి యొక్క యజమాని వచ్చిన తర్వాత మాట్లాడదామని చెప్పి,ఆ తర్వాత అనుకున్న ప్రకారముగా సమయము దాటి దాదాపు ఒక ఏడాది గా కాలయాపన చేశారని మా కుల బంధువులందరికి ఆరాధ్య దైవమైన బీరప్ప అదేవిదంగా ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఉన్నందువల్ల మా కుల పెద్దలము అందరము సాయంత్రము బోనాల ఉత్సవాలని పూర్తి చేసుకోవడము జరిగిందని, అందాజ 02.00 గంటల సమయములో అట్టి దేవాలయాల వద్దకి ఎవరు లేని సమయములో ఒక నెంబర్ ప్లేట్ లేని జేసీబీ సాయముతో వచ్చి అట్టి పుట్టింగ్స్ ని ధ్వంసం చేసి అట్టి నిర్మాణమునకి వాడాలనుకున్న కొంత ఐరన్ ని కూడా ఎత్తుకొని వెళ్లడము జరిగిందని,అంతే కాకుండా బీరప్ప గుడి ముందు ఉన్నటువంటి చిన్న గుడి యొక్క నిర్మాణపు పై కప్పును ధ్వంసం చేసినారని,వెంటనే మేము అక్కడికి వెళ్ళి తెలుసుకోగా అట్టి జేసీబీ నడిపిన వ్యక్తి పేరు ఇబ్రాహీం నివాసము చౌక్కంపేట్ గ్రామము అలాగే జేసీబీ యొక్క యజమాని పేరు నేనావత్ గణేష్ చించొడ్ అని తెలిసిందని,

తర్వాత మేము డ్రైవరు ఇబ్రాహీం ని అడుగగా ఇట్టి పనిని మిన్నయ్య మరియు రోణక్ అనే వ్యక్తులు చేయించినారని,జేసీబీ యొక్క నెంబరు తెలుసుకొనగా టీజీ 07ఎన్ 3804 అని తెలిసిందని,ఇలా నూతన గుడి నిర్మాణానికి వేసినటువంటి పుట్టింగ్ నిర్మాణలను తొలగించడం పట్ల కురుమ కులస్తుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం పట్ల,కట్టుబాట్లను కించపరచడం పట్ల వారి కుల దైవాలైన బీరప్ప, మహంకాళి,ఎల్లమ్మ గుడుల నూతన నిర్మాణాలను తొలగించడం పట్ల స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## కరాటే పోటీలలో విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన మధుయాష్కి గౌడ్





**చంపాపేట,(ప్రజావినికిడి):**మద్ది కన్నన్ గౌడ్ ఆధ్వర్యంలో చంపాపేట లక్ష్మీ గార్డెన్స్ లో నిర్వహించిన 2వ ఇంటర్నేషనల్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ -2026 పోటీలకు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రెండు రోజులపాటు నిర్వహించిన పోటీలలో భాగంగా విజేతలకు ఆయన బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల రవీందర్ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్,నేలపాటి రామారావు, సీనియర్ నాయకులు మకుటం సదాశివుడు, కుట్ల నరసింహ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు శ్రీనాథ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొండోజు శ్రీనివాస్, నాయకులు నరేష్ గుప్తా, జహంగీర్ బాబా గౌడ్,విజయ్ కుమార్ గౌడ్, వేణు గౌడ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# టాప్ కళాశాలల్లో సీట్లకు డిమాండ్ లేదు.

**హైదరాబాద్ ఆగస్టు 2,(ప్రజావినికిడి):** ఎప్‌సెట్ ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన విద్యార్థులు 70నుంచి 80శాతం వరకు కళాశాలల్లో రిపోర్ట్ చే సినట్లు తెలిసింది. మిగతా 20 శాతం కళాశాలల్లో చేరడానికి ముందుకు రావడం లేదు. ఇంజనీరింగ్ తొలి విడత కౌన్సెలింగ్‌లో 79,891 సీట్లు కేటాయించగా, 8,162 మిగిలాయి. సీట్లు పొందిన వా రిలో 19,325 మంది ఆన్‌లైన్ సెల్ఫ్ రిపోర్టింగ్ చే యలేదు. దాంతో మొత్తం సీట్లతో పాటు అదనం గా అందుబాటులోకి వచ్చిన 4,347 సీట్లను రెం డో విడత కౌన్సెలింగ్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. రెండు విడతల్లో కలిపి మొత్తం 80,167 సీట్లు కేటాయించగా, 71,452 మంది విద్యార్థ్ లు రిపోర్టింగ్ చేయగా, 8,710 మంది రిపోర్టింగ్ చేయలేదు. తుది విడత కౌన్సెలింగ్‌లో 22,972 అందుబాటులో ఉండగా, వెబ్ ఆప్షన్ల నమోదు ప్రక్రియ ఆదివారం ముగిసింది.ఈ నెల 5వ తేదీన చివరి విడత ఇంజనీరింగ్ సీట్లు కేటాయించనున్నారు. ఎప్‌సెట్‌లో ర్యాంకు సాధించి ఎప్‌సెట్‌తో పాటు ఇతర కౌన్సెలింగ్‌లలో కూడా పాల్గొంటున్న మెరిట్ విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటి వంటి జాతీ య సంస్థలలో సీటు లభిస్తే అక్కడికే వెళ్తున్నారు. ఈసారి టాప్ కళాశాలల్లో సీట్లకు కూడా ఇదివరకు ఉన్న డిమాండ్ కనిపించడం లేదు. ఇదివరకు టాప్ కళాశాలల్లో కన్వీనర్ కోటాతో పాటు యాజమాన్య కోటా సీట్లు 100 శాతం భర్తీ అయ్యేవి. యాజమాన్య కోటా సీట్ల కోసం కనీసం ఆరు నెలల ముందే అడ్వాన్స్ చెల్లించి సీటు రిజర్వ్ చే సుకునేవారు. కానీ, గత రెండు మూడేళ్లుగా టాప్ కళాశాలల్లో సైతం కొన్ని బ్రాంచీల్లో సీట్లు మిగులుతున్నాయి. మెరిట్ విద్యార్థులు ఐఐటి,ఎన్ఐటి, ఇతర జాతీయ విద్యాసంస్థల వైపే మొగ్గ చూపుతున్నారు.రాష్ట్ర



ఎప్‌సెట్‌కు హాజరయ్యే మెరిట్ విద్యార్థులు, జెఇఇ వంటి జాతీయ ప్రవేశ పరీక్షకు కూడా సీరియస్‌గా సిద్ధమై పరీక్ష రాస్తున్నారు. దాంతో వారికి రెండు పరీక్షల్లో మంచి ర్యాంకులే వస్తున్నాయి. మొదటి ప్రాధాన్యత మాత్రం జెఇఇకే ఇస్తున్నారు. ఈ ఏడాది ఎప్‌సెట్ ర్యాంకులు పొందిన విద్యార్థుల్లో సుమారు 15 శాతం మంది ఐఐటి- జెఇఇ మెయిన్, అడ్వాన్స్‌డ్ జాతీయ పరీక్షల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ఐఐటి, ఎన్ఐటిల్లో సీట్లు పొందారు. ఇదివరకు ఇక్కడి టాప్ కళాశాలల్లో ఒక సీటు కోసం వందల మంది మెరిట్ విద్యార్థులు పోటీ పడేవారు. కానీ ఏడాదికి ఏడాదికీ పరిస్థితి మారుతూ వస్తోంది. మెరిట్ విద్యార్థులు ఐఐటి, ఎన్ఐటిలకే అధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్ర కళాశాలల వైపు చూడటం లేదు.

**ఏటా మిగులుతున్న సీట్లు**

ఒకప్పుడు ఇంటర్ ఎంపిసి ఉత్తీర్ణత అయితే చాలు, ఏదో ఒక కళాశాలలో ఇంజనీరింగ్‌లో చేరేవారు. రానురాను ఇంజనీరింగ్ విద్యలో ప్రమాణాల పెంపుపై ప్రభుత్వం దృష్టి సారించడం, క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులకు మెరిట్ ఉంటేనే ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు ముందుకురావడం వంటి పరిణామాల నేపథ్యంలో విద్యార్థులు, తల్లిదండ్రుల ఆలోచన విధానం కూడా మారుతూ వస్తోంది. ఖర్చు ఎక్కువైనా ఎన్ఐటి, ఐఐటి, ఇతర జాతీయ సంస్థల్లో ఇంజనీరింగ్ చేయడమే ఉత్తమమని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ అక్కడ సీటు రాకపోతే ఇక్కడి టాప్ కళాశాలల్లో ప్రవేశం పొందేలా ప్రయత్నాలు చేస్తున్నారు. దాంతో రాష్ట్రంలో ఏటా సీట్ల సంఖ్య పెరుగుతున్నా, కన్వీనర్ కోటా సీట్లు కూడా పూర్తిగా భర్తీ కావడం లేదు. ఈ ఏడాది రాష్ట్రంలో కన్వీనర్ కోటా కింద 176 కాలేజీల్లో 94,424 సీట్లు అందుబాటులోకి ఉండగా, రెండో విడతలో 80,167(84.9 శాతం) సీట్ల కేటాయింపు జరిగింది. అందులో 71,452 మంది విద్యార్థులు రిపోర్టింగ్ చేయగా, 8,710 మంది రిపోర్టింగ్‌కు దూరంగా ఉన్నారు.

# బోరబండలో కారు బీభత్సం..

## మైనర్ బాలుడి డ్రైవింగ్.. ఇద్దరికి తీవ్ర గాయాలు

ఏడు బైక్‌లను ఢీకొట్టి, ఇద్దరిపైకి దూసుకెళ్లిన వాహనం

ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు, కారు కింద నలిగిపోయిన వైనం

పారిపోయేందుకు యత్నించిన మైనర్‌ను పట్టుకున్న స్థానికులు

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**హైదరాబాద్ ఆగస్టు 2,(ప్రజావినికిడి):** హైదరాబాద్‌లో ఆదివారం ఓ మైనర్ బాలుడు లైసెన్స్ లేకుండా కారు నడిపి బీభత్సం సృష్టించాడు. బోరబండ ప్రాంతంలో మారుతి బాలెనో కారుపై నియంత్రణ కోల్పోయి, మొదట పార్కింగ్ చేసి ఉన్న ఏడు ద్విచక్రవాహనాలను ఢీకొట్టాడు. అనంతరం చర్చికి వెళుతున్న ఇద్దరు సోదరులు ప్రయాణిస్తున్న బైక్‌పైకి కారును దూసుకెళ్లడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి.

ఈ ప్రమాదమంతా అక్కడి సీసీటీవీ కెమెరాల్లో రికార్డయ్యింది. కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో బైక్‌పై ఉన్న రాజ్ కుమార్ (60), ప్రభాకర్ (55) అనే సోదరులు కిందపడిపోయారు. ఈ ఘటనలో ప్రభాకర్‌కు స్వల్ప గాయాలు కాగా, రాజ్ కుమార్ కారు కింద చిక్కుకుపోయారు. ఇది గమనించిన స్థానికులు వెంటనే అక్కడికి పరుగెత్తుకొచ్చి, కారును పైకి లేపి అతడిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ వేర్వేరు ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించారు.

ప్రమాదం జరిగిన తర్వాత ఆ 17 ఏళ్ల బాలుడు అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. అయితే, స్థానికులు అతడిని వెంబడించి పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ క్రమంలో స్థానికులు బాలుడిపై దాడి చేసినట్టు కూడా తెలుస్తోంది. కారు వాషింగ్ చేసిన తర్వాత తాళాలు అందులోనే ఉండటంతో, బాలుడు సరదాగా డ్రైవింగ్ కోసం కారును బయటకు తీసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలింది.ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# భారత్‌కు బిగ్ షాక్...

## శ్రీలంక పర్యటనకు బుమ్రా దూరం..!



ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో కీలకమైన పర్యనటకు ముందే భారత జట్టుకు బిగ్ షాక్. శ్రీలంక పర్యటనకు ఎంపికైన జస్ప్రీత్ బుమ్రా టెస్టు సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఫిట్‌నెస్ టెస్టులో పాసైన బుమ్రా.. మోకాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోకపోవడమే అందుకు కారణం. దాంతో, లంకతో రెండు టెస్టుల సిరీస్‌కు యార్కర్ కింగ్ అందుబాటులో ఉండడని ఆదివారం భారత క్రికెట్ నియంత్రణ మండలి వెల్లడించింది.శ్రీలంక పర్యటనకు స్క్వాడ్‌తో కలుస్తాడనుకున్న జస్ప్రీత్ బుమ్రా సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు రోజుల క్రితమే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఫిట్‌నెస్ సాధించిన అతడు.. మోకాలి గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. కాబట్టి.. లంకతో రెండు టెస్టుల సిరీస్‌కు ఎంపికైన బుమ్రాను స్క్వాడ్ నుంచి తప్పించనుంది బీసీసీఐ. ఇంగ్లండ్ పర్యటనలో రెండో వన్డేలో గాయపడిన యార్కర్ కింగ్.. అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు ఆడలేదు. సీఓఈలో ఫిట్‌నెస్‌పై దృష్టి సారించిన అతడు.. శ్రీలంక పర్యటనకు సిద్ధంగా ఉంటాడని బీసీసీఐ ఆశించింది. కానీ, అతడు వంద శాతం కోలుకోలేదు. దాంతో.. బుమ్రా గైర్హాజరీలో భారత పేస్ దళానికి అనుభవజ్ఞుడైన సిరాజ్ నాయకత్వం వహించనున్నాడు. అయితే.. బుమ్రా స్థానంలో మరొకరిని ఇంకా స్క్వాడ్‌లోకి తీసుకోలేదు. జట్టు ఆగస్టు 4వ తేదీన శ్రీలంక పర్యటనకు వెళ్లనుంది. షెడ్యూల్ ప్రకారం గాలేలో ఆగస్టు 15వ తేదీన తొలి టెస్టుకు ముందు శుభ్‌మన్ గిల్ సేన నాలుగు రోజులు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడాల్సి ఉంది. అయితే.. అనుకోని కారణాల వల్ల షెడ్యూల్ మారింది. నాలుగు రోజుల వామప్ మ్యాచ్‌ను కాస్త మూడు రోజులకు కుదించారు. ఇందుకు కారణం ఏంటనేది మాత్రం తెలియాల్సి ఉంది. గాలే టెస్టు అనంతరం ఆగస్టు 23న కొలంబోలో రెండో టెస్టులో ఇరుజట్లు తలపడనున్నాయి. ప్రస్తుతం ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో 5వ స్థానంలో ఉన్న గిల్ సేన.. ఈ రెండు మ్యాచుల్లో గెలిచినా టాప్-2లోకి వచ్చే అవకాశాలు తక్కువే.భారత టెస్టు స్క్వాడ్ : శుభ్‌మన్ గిల్(కెప్టెన్), కేఎల్ రాహుల్(వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), సాయి సుదర్శన్, ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మానవ్ సుతార్, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, గుర్నూర్ బ్రార్, దేవ్‌దత్ పడిక్కల్, సరాన్ష్ జైన్.

# సెమీస్‌కు శ్రీజ



న్యూఢిల్లీ: కామన్వెల్త్ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో భారత ప్యాడ్లర్లు అన్ని విభాగాల్లోనూ సెమీఫైనల్ చేరుకున్నారు. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో తెలుగమ్మాయి ఆకుల శ్రీజ 4-0 (13-11, 11-4, 11-9, 12-10)తో ఇంగ్లండ్‌కు చెందిన టిన్ టిన్ హోను చిత్తు చేయగా, యశస్విని ఘోర్పడే 4-0తో ఆస్ట్రేలియా ప్యాడ్లర్ కాన్‌స్టాంటినాను ఓడించింది.సిండ్రెలా దాస్ 4-2తో టాప్ సీడ్ ఆస్ట్రేలియా ప్లేయర్ యాంగ్జీ ల్యూకు షాకివ్వగా.. సుతీర్థ ముఖర్జీ 4-1తో మిన్ హ్యుంగ్ జీ (ఆస్ట్రేలియా)ని ఓడించింది. పురుషుల క్వార్టర్స్‌లో టాప్ సీడ్ మానుష్ షా 4-2తో ఆదిత్య సరీన్ (ఆస్ట్రేలియా)ను ఓడించి ముంద ంజ వేయగా.. పయాస్ జైన్, అంకుర్ భట్టాచార్జీ, మానవ్ ఠక్కర్ కూడా సెమీస్‌లో అడుగుపెట్టారు

# భారత బాక్సర్ల పసిడి పంట

### కామన్వెల్త్ గేమ్స్‌లో 7 స్వర్ణాలు, 3 రజతాలు సొంతం

### బల్లెం వీరుడు నీరజ్ చోప్రాకు సిల్వర్

### పారా అథ్లెట్ సోమన్ రాణాకు గోల్డ్

బాక్సింగ్ రింగ్‌లో పంచ్ వీరుల విశ్వరూపంతో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ స్వర్ణోత్సవం చేసుకుంది. ఇది వరకు ఒక ఎడిషన్‌లో మూడు స్వర్ణాలు మాత్రమే బాక్సింగ్‌లో దేశానికి అత్యుత్తమ ప్రదర్శన అయితే ఈసారి ఏకంగా 7 పసిడి పతకాలతో సరికొత్త చరిత్ర సృష్టించింది. గ్లాస్గోకు వచ్చిన 14 మంది మన బాక్సర్లలో పది మంది పతకాలు




కొల్లగొట్టగా, అందులో ఏడు బంగారు పతకాలు, 3 రజతాలు ఉండటం విశేషం. పారా అథ్లెట్ సోమన్ రాణా కూడా పసిడి పతకం అందుకోవడంతో మెగా గేమ్స్‌లో ఒకే రోజు 8 పసిడి పతకాలతో పండగ చేసుకున్న భారత్ పట్టికలో టాప్-5లోకి దూసుకొచ్చింది.గ్లాస్గో: భారీ అంచనాలతో బరిలోకి దిగిన భారత బాక్సర్లు కామన్వెల్త్ గేమ్స్‌లో పసిడి పతకాల పంట పండిచారు. శనివారం మధ్యాహ్నం ప్రీతి పవార్ ఆరంభించిన గోల్డెన్ పంచ్.. రాత్రి అంకుశ్ పంఘల్ తెచ్చిన ఆఖరి బంగారు పతకం వరకూ కొనసాగింది. జైస్మిన్ లంబోరియా, సాక్షి చౌదరి, ప్రియ ఘంగాస్ , అరుంధతి చౌదరి, సచిన్ సివాచ్ కూడా పసిడి పతకాలకు గురిపెట్టగా.. ఒలింపిక్ మెడలిస్ట్ లవ్లీనా బొర్గోహైన్, జాదుమణి సింగ్, నరేందర్ బెర్వాల్ రజతాలు తీసుకొచ్చారు. కామన్వెల్త్ చరిత్రలో భారత బాక్సర్లకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. 2010, 2018, 2022 ఎడిషన్లలో మూడేసి స్వర్ణాలే ఇప్పటిదాకా రికార్డు కాగా.. గ్లాస్గోలో బాక్సర్లు ఆల్‌టైమ్ రికార్డు సృష్టించారు.దీశీఇఅఅస్త్రపవర్‌ఫుల్ పంచ్‌లుబాక్సింగ్‌లో ప్రీతి పవార్ భారత్‌కు తొలి స్వర్ణాన్ని అందించింది. మహిళల 54 కేజీ ఫైనల్లో 22 ఏండ్ల ప్రీతి 5-0తో కెనడాకు చెందిన స్కార్లెట్ డెల్గాడోను చిత్తు చేసింది.

# రహానేకు 'ఫిక్స్‌డ్ పింఛన్'.. ప్రతినెల భారీ మొత్తం చెల్లించనున్న బీసీసీఐ..!

అంతర్జాతీయ క్రికెట్ సహా ఫ్రాఛైంజీ టోర్నీలకు సైతం వీడ్కోలు పలికిన అజింక్యా రహానే కు భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆర్థికంగా అండగా నిలువనుంది. మిడిలార్డర్ బ్యాటర్‌గా, వైస్ కెప్టెన్‌గా సుదీర్ఘ కాలం భారత జట్టుకు సేవలందించిన అతడికి ప్రతినెలా ఫిక్స్‌డ్ పింఛను ఇవ్వనుంది. అందరూ మాజీఆటగాళ్ల మాదిరిగానే అతడికి కూడా పెద్ద మొత్తంలో ముట్టజెప్పనుంది బీసీసీఐ. ఇకనుంచి నెలనెలా రూ.70 వేలు పింఛను రూపంలో రహానే అందుకోనున్నాడు. ఈ విషయాన్ని బీసీసీఐ ధ్రువీకరించింది.పునరాగమనం కోసం నిరీక్షించి.. సెలెక్టర్ల వైఖరితో వీడ్కోలు పలికిన అజింక్యా రహానే ఇకపై కూడా బీసీసీఐ నుంచి ఆదాయం అందుకోనున్నాడు. రిటైర్మెంట్ అనంతరం మాజీలకు ఆనవాయితీగా ఇచ్చే మంత్లీ పింఛన్ ఇప్పుడు రహానేకు దక్కనుంది. టీమిండియా తరఫున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడిన ఈ వెటరన్ బీసీసీఐ ఫిక్స్‌డ్ పింఛనుకు అర్హత సాధించాడు. 80కి పైగా టెస్టులు ఆడినందున ఇకనుంచి భారత బోర్డు ప్రతి నెలా అతడికి రూ.70 వేలు చెల్లించనుంది. గంగూలీ హయాంలో.. మొదట్లో రహానే అంత అనుభమున్న మాజీ ఆటగాళ్లకు నెలకు రూ.50 వేలు మాత్రమే ఇచ్చేవారు. కానీ, నాలుగేళ్ల క్రితం సౌరవ్ గంగూలీ బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఈ మొత్తాన్ని మరో 20 వేలకు పెంచారు. దాంతో.. అప్పటి నుంచి వీడ్కోలు పలికిన భారత ఆటగాళ్లకు ప్రతినెలా ఫిక్స్‌డ్ పింఛనుగా రూ.70లు ఇస్తోంది బీసీసీఐ.'మాజీ ఆటగాళ్లు ఆర్థికంగా మంచి స్థితిలో ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. భారత క్రికెట్‌కు విశేష సేవలందించిన వాళ్లకు వీడ్కోలు అనంతరం ఏ కష్టం రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీసీసీఐ మీద ఉంది' అని ఫిక్స్‌డ్ పింఛనును రూ.70వేలకు పెంచడంలో తన ఉద్దేశాన్ని వెల్లడించాడు గంగూలీ. క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన రహానే తన తదుపరి ప్రణాళికలు ఏంటీ? అనేది ఇంకా వెల్లడించలేదు. సుదీర్ఘ అంతర్జాతీయ అనుభవమున్న అతడు కోచ్‌గా అవతారమెత్తే అవకాశాల్ని కొట్టిపారేయలేం. వచ్చే సీజన్ ఐపీఎల్‌లో అతడిని క్రికెట్ డైరెక్టర్ లేదా.. బ్యాటింగ్ కోచ్‌గా నియమించుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తి చూపినా ఆశ్చర్యమేమీలేదు.




# వ్యక్తిగత గోప్యతపై యువరాజ్ సింగ్ పిటిషన్..

## ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు

వ్యక్తిగత గోప్యతకు సంబంధించి టీమిండియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్, ప్రపంచకప్ హీరో యువరాజ్ సింగ్ వేసిన పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. యువరాజ్ సింగ్ వ్యక్తిగత హక్కులకు, గోప్యతకు భంగం కలిగించవద్దని స్పష్టంచేసింది. యువరాజ్ అనుమతి లేకుండా అతడి పేరు, ఫొటోలు, గొంతును వాణిజ్య లేదా వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఉపయోగించకూడదని థర్డ్ పార్టీలను నియంత్రిస్తూ జస్టిస్ జ్యోతి సింగ్ మధ్యంతర ఉత్తర్వులు జారీచేశారు.ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో సృష్టించిన డీప్‌ఫేక్ వీడియోలు, వివాదాస్పద ఫొటోలు తన ప్రతిష్ఠను దిగజార్చేలా ఉన్నాయని, టీషర్టులు, ఇతర వస్తువులపై తన పేరును అక్రమంగా వాడుకుంటూ వ్యాపారం చేస్తున్నారని యువరాజ్ హైకోర్టును ఆశ్రయించాడు. ఇతర క్రీడాకారులపై దాడి చేస్తున్నట్లు, మతపరమైన భావాలను దెబ్బతీసేలా, అసభ్యకరమైన భాషతో కూడిన డీప్‌ఫేక్ కంటెంట్‌ను సోషల్ మీడియాలో వ్యాప్తి చేస్తున్నారని అతడి తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ జ్యోతి సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'సుదీర్ఘ కాలంపాటు దేశానికి ప్రాతినిధ్యం వహించిన యువరాజ్ ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. ఆయన కష్టపడి సాధించిన నమ్మకాన్ని, గౌరవాన్ని దెబ్బతీసేలా ప్రవర్తించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి' అని వ్యాఖ్యానించారు. యువరాజ్ ఆమోదం లేకుండా రూపొందించిన అభ్యంతరకర పోస్టులు, వీడియోలను తక్షణమే తొలగించాలని మెటా సహా ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను కోర్టు ఆదేశించింది.





సోనాల్ చౌహాన్

# ఒకే ఒక్క సినిమా.. 30 లిప్ లాక్స్.

కొన్ని సినిమాలతోనే చాలా మంది హీరోయిన్ ఇండియా వైడ్ గా క్రేజ్ తెచ్చుకుంటున్నారు. ఒకే ఒక్క సినిమాతో పాన్ ఇండియా స్టార్స్ గా మారిన హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. ఈ వయ్యారి భామ కూడా అదే కోవకు చెందింది. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ హాట్ బ్యూటీ సోనాల్ చౌహాన్. చేసింది తక్కువ సినిమాలే అయినా సోషల్ మీడియాలో, సినీ వర్గాల్లో ఈమెకు విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ అమ్మడు ఆశించిన స్థాయిలో ఆఫర్స్ అందుకోలేకపోతుంది. అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది.1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ 'ఆప్కా సురూర్'లోని 'సంఝో నా' సాంగ్‌తో పాపులర్ అయ్యింది.అయితే, ఈమె కెరీర్‌లో ఒకే ఒక సినిమా ఏకంగా 30 ముద్దు సీన్ల కారణంగా అప్పట్లో సంచలనంగా మారింది.1987 మే 16న నోయిడాలో జన్మించిన సోనాల్ చౌహాన్, ఢిల్లీలోని గార్గి కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. 2005లో 'మిస్ వరల్డ్ టూరిజం' టైటిల్‌ను గెలుచుకున్న తొలి ఇండియన్‌గా ఆమె రికార్డు సృష్టించింది. ఆ తర్వాత హిమేష్ రేష్మియా పాపులర్ మ్యూజిక్ ఆల్బమ్ ' ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. ఈ క్రేజ్‌తో 2008లో ఇమ్రాన్ హష్మీ సరసన జన్నత్ సినిమాతో బాలీవుడ్‌లోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చింది. ఈ సినిమా సూపర్ హిట్ అవ్వడమే కాకుండా, సోనాల్‌ను ఓవర్ నైట్ స్టార్ డమ్ తో పాటు కుర్రాళ్ల డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. అయితే ఆతర్వాత అవకాశాలు అందుకోవడం లోనే సోనాల్ వెనకబడింది. ఈ క్రమంలోనే 2013లో ఆమె నీల్ నితిన్ ముఖేష్‌తో కలిసి '3+ -- ఎ కిల్లర్ కనెక్షన్' అనే హర్రర్ థ్రిల్లర్ చిత్రంలో నటించింది. ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది.



# నా పర్సనల్ లైఫ్ గురించి మీకేం తెలుసు..?

దక్షిణాది సినీప్రియులకు అత్యంత ఇష్టమైన హీరోయిన్లలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా సైలెంట్ అయిన ఈ కేరళ కుట్టి.. ఇప్పుడిప్పుడే తిరిగి సినిమాల్లో, అటు సోషల్ మీడియాలో యాక్టివ్ అయ్యింది. తాజాగా తన కొత్త సినిమా ప్రెస్ మీట్ లో పాల్గొంది.

అనుపమ పరమేశ్వరన్.. తెలుగులో వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్. కొన్నాళ్లుగా సైలెంట్ అయిన ఈ అమ్మడు.. ఇప్పుడు తిరిగి అటు సోషల్ మీడియా, ఇటు సినిమాల్లో యాక్టివ్ అయ్యింది. తాజాగా ఆమె నటిస్తున్న లేటేస్ట్ మూవీ క్రేజీ కళ్యాణం. ఇందులో తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, వీగే నరేశ్, కిరిటీ కీలకపాత్రలు పోషిస్తున్నారు. యారో సినిమాస్ బ్యానర్ పై బూసం జగన్మోహన్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి భద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను త్వరలోనే అడియన్స్ ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ 1న హైదరాబాద్ లో ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్ జరగ్గా.. డైరెక్టర్ నందినీ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో అనుపమకు వరుస ప్రశ్నలు ఎదురయ్యాయి. ముఖ్యంగా ఇటీవల ఆమె చేసిన ఇన్ స్టా పోస్ట్ పై ప్రశ్నించగా తనదైన స్టైల్లో రియాక్ట్ అయ్యింది.మీడియా ఇంటరాక్షన్ సందర్భంగా, రిపోర్టర్ అనుపమను ఆమె గతంలో ప్రైవేట్‌గా ఉండేవారని, అయితే గడిచిన కొన్ని రోజులుగా సోషల్ మీడియా ద్వారా విషయాలను బయటపెట్టడం అవసరమా అని ప్రశ్నించారు. ముఖ్యంగా ఆమె అభిమానులతో రీల్స్ ద్వారా కనెక్ట్ అయ్యేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి భిన్నంగా ఉందని రిపోర్టర్ పేర్కొన్నారు.ఇందుకు అనుపమ స్పందిస్తూ.. "అది నా సోషల్ మీడియా. నేను ఏమి పోస్ట్ చేయాలో నేను నిర్ణయించుకుంటాను," అని అన్నారు. తాను దేనినీ బయటపెట్టలేదని, కేవలం ఒక మహిళ పరివర్తన గురించి మాట్లాడుతున్నానని, అలా చేసినందుకు గర్వపడుతున్నానని ఆమె తెలిపారు. రిపోర్టర్ అది అవతలి వారిని నిందించడం కాదా అని అడగగా, అనుపమ, "నా గురించి మీకు ఏమి తెలుసా? నా జీవితం గురించి మీకు ఏమి తెలుసు?" అని ఎదురు ప్రశ్నించారు. ఎవరికీ తెలియదని రిపోర్టర్ ఒప్పుకోవడంతో, అనుపమ "సో, సో పర్వాలేదు. అది మా ఇన్‌స్టాగ్రామ్. మాకు నచ్చినది మేము పోస్ట్ చేస్తాము. అంతే," అని ముగించారు. ప్రస్తుతం అనుపమ చేసిన కామెంట్స్ నెట్టింట వైరలవుతున్నాయి.




# మొన్న కామాఖ్య.. నేడు చైనా పీస్.

నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్ హీరోలుగా అక్కి విశ్వనాథ రెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న యూనిక్ స్పై డ్రామా 'చైనా పీస్'. మూన్ లైట్ డ్రీమ్స్ బ్యానర్‌పై తెరకెక్కిన ఈ చిత్రంలో కమల్ కామరాజు, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ కీలక పాత్రలు పోషించారు. ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్‌ను క్రియేట్ చేసింది. యూనిక్ కాన్సెప్ట్, ఆకట్టుకునే ప్రెజెంటేషన్, యాక్షన్, థ్రిల్, హ్యూమర్ ఎలిమెంట్స్‌తో విడుదలైన టీజర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇంతకుముందు 'చైనా పీస్' పేరుతో ప్రేక్షకులకు పరిచయమైన ఈ చిత్రం, ఇప్పుడు 'సీక్రెట్ సోల్జర్' పేరుతో ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రానికి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) యూ/ఏ 16ం సర్టిఫికెట్ జారీ చేసింది.

అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని 2026 సెప్టెంబర్‌లో థియేటర్లలో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. ఈ చిత్రానికి సురేష్ రగుతు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరించగా, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటర్‌గా పనిచేశారు. నిహాల్ కోదాటి, సూర్య శ్రీనివాస్, హర్షిత బండ్కమూరి, కమల్ కామరాజు, తులసి, రఘు బాబు, రంగస్థలం మహేష్, శ్రీనివాస్ వడ్లమాని, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రలు పోషిస్తున్నారుటెక్నికల్ టీం:రచన, దర్శకత్వం: అక్కి విశ్వనాథ రెడ్డిబ్యానర్: మూన్ లైట్ డ్రీమ్స్డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ: సురేష్ రగుతుసంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్ఎడిటర్: మార్తాండ్ కె. వెంకటేష్పీఆర్వో: తేజస్వీ సజ్జా

# ఎల్లమ్మా తల్లీ.. దీవించమ్మా!

## బోనమెత్తిన టాలీవుడ్ హీరోయిన్..



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ బోనాల మహోత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. తరాజుల విన్యాసాలు, డప్పు వాయిద్యాల మధ్య భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది.హైదరాబాద్ నగర వ్యాప్తంగా బోనాల సంబరాలు అంబరాన్నంటున్నాయి. సామాన్యులతో పాటు పలువురు సినీ ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో భాగమవుతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ హీరోయిన్ వాసవి గణేశన్ బోనాల ఉత్సవాల్లో పాల్గొంది. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లీ బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. హుషారు పిట్టలతో హీరోయిన్ గా పరిచయం కానున్న వాసవీ గణేశన్ తాజాగా బోనమెత్తింది. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన పొటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. వీటికి 'ఎల్లమ్మా తల్లీ బ్లెస్సింగ్స్' అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం ఈ ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారాయి. ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

ఈ ఫొటోల్లో చీరకట్టులో చాలా సంప్రదాయబద్ధంగా దర్శనమిచ్చింది వాసవి గణేశన్. ప్రస్తుతం ఈ యంగ్ హీరోయిన్ బోనాల ఫొటోలు నెటిజన్లను బాగా ఆకట్టుకుంటున్నాయి. కాగా వాసవి హీరోయిన్ గా నటిస్తోన్న హుషారు పిట్టలు సినిమా స్వాతంత్ర దినోత్సవం కానుకగా ఆగస్టు 15న విడుదల కానుంది.

# తెలుగులో ఆ హీరో ఫుల్ హార్డ్ వర్కర్.. కామెడీ టైమింగ్ మాత్రం వేరే లెవల్.



సౌత్ ఇండస్ట్రీలో నటుడిగా, దర్శకుడిగా, కొరియోగ్రాఫర్ గా తనదైన ముద్రవేశారు ప్రభుదేవ. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో కీలకపాత్రలు పోషించారు. అలాగే అద్భుతమైన పాటలకు కొరియోగ్రఫీ అందించారు. అంతేకాకుండా సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించి దర్శకుడిగానూ సక్సెస్ అయ్యారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తనకు తెలుగులో ఇష్టమైన హీరో గురించి.. అలాగే ఆయన యాక్టింగ్, హార్డ్ వర్కింగ్, కామెడీ టైమింగ్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేశారు. టాలీవుడ్ ఇండస్ట్రీలో తనకు మెగాస్టార్ చిరంజీవి అంటే చాలా ఇష్టమని.. ఆయన కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్ అని అన్నారు. ఆ రోజుల్లో చిరంజీవి డ్యాన్సర్లలో అగ్రస్థానంలో ఉన్నారని.. ఆయన అలుపెరుగని కృషిని మరోసారి గుర్తు చేసుకున్నారు.ప్రభుదేవా మాట్లాడుతూ, "చిరంజీవి సార్ నిజంగానే కింగ్ ఆఫ్ హార్డ్ వర్కింగ్. ఆయనకు అలుపే లేదు," అని ప్రభుదేవా అన్నారు. తనతో ఉన్న జ్ఞాపకాలను పంచుకుంటూ, "సాయంత్రం రిహార్సల్స్‌కి పిలిచి ఆయన డ్యాన్స్ చేస్తూ ఉండేవారు. నేను అలా కూర్చుని చూసేవాడిని. ఆయన ఇంట్లో దోశలు భయంకర ఫేమస్. ఆ దోశలు నన్ను తినపెట్టి, ఆయన మళ్ళీ డ్యాన్స్ ప్రాక్టీస్ చేస్తూ ఉండేవారు. చిరంజీవి సార్ అంతటి అంకితభావంతో పనిచేసేవారు" అని వివరించారు. చిరంజీవికి స్టార్‌డమ్ రావడానికి, ప్రజల్లో విశేష ఆదరణ పొందడానికి ఆయన పాటలు, ముఖ్యంగా వినూత్నమైన డ్యాన్స్ స్టెప్పులు ప్రధాన కారణం" అని అన్నారు.చరంజీవి డ్యాన్స్‌లోనే కాకుండా, నటనలోనూ తనదైన ముద్ర వేశారని ప్రభుదేవా స్పష్టం చేశారు. "చిరంజీవి సార్ కామెడీ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఒక కంప్లీట్ ప్యాకేజ్ సార్. ఆయన నటన అద్భుతం. భావోద్వేగాలను పండించడంలో ఆయనకు సాటి లేరు. స్టైల్, డ్యాన్స్ -- ఇలా అన్ని విభాగాల్లోనూ చిరంజీవి సంపూర్ణ కళాకారుడు" అని ప్రభుదేవా చెప్పుకొచ్చారు.

# ఇప్పుడు ఉన్న హీరోలలో అతడు చాలా స్పెషల్.



తెలుగు చిత్రసీమలో నాలుగు దశాబ్దాలుగా హీరోగా, సహాయ నటుడిగా రాణిస్తున్నారు శ్రీకాంత్. ఇప్పటికీ వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తున్నారు. అయితే ఓ ఇంటర్వ్యూలో శ్రీకాంత్ మాట్లాడుతూ.. తన ప్రస్తుత కెరీర్ దశను ఒక "బోనస్" గా తెలిపారు. "సెకండ్ ఇన్నింగ్స్" లో తాను టెన్షన్లు లేకుండా పనిచేయడాన్ని ఆస్వాదిస్తున్నానని, డబ్బు కంటే ఇదే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదివరకు హీరోగా ఉన్నదానికంటే ఇప్పుడు మరింత సంతృప్తిగా ఉన్నానని వెల్లడించారు. తన కుమారుడు రోషన్ కెరీర్ ను పర్యవేక్షిస్తూనే, తాను కూడా విభిన్నమైన కథాంశాలతో హీరోగా సినిమాలు చేయాలనే ఉద్దేశం ఉందని చెప్పారు. ఓటీటీ ప్లాట్‌ఫామ్ చరణ్ లోనూ ఉన్నాయని అన్నారు. చరణ్ చాలా మెచ్యూర్డ్, ఇంటెలిజెంట్ వ్యక్తి అని, డిగ్నిఫైడ్ గా ఉంటాడని ప్రశంసించారు. ఆర్ఆర్ఆర్ వంటి భారీ విజయం సాధించి, అంతర్జాతీయ స్టార్ గా ఎదిగినా కూడా చరణ్ లో ఎలాంటి గర్వం లేదని, సెట్ లో చాలా సింపుల్ గా ఉంటాడని శ్రీకాంత్ వివరించారు. చిరంజీవి మాదిరిగానే చరణ్ కూడా అందరినీ దగ్గరకు తీసుకుని మాట్లాడుతూ, అన్నయ్య అని పిలుస్తూ ఎంతో గౌరవం ఇస్తాడని తెలిపారు. చరణ్ లోని డీసెంట్ స్వభావం, హుందాతనం తనకు బాగా నచ్చుతాయని చెప్పారు. వయసులో చిన్నవాడైనప్పటికీ, చాలా పరిణతి చెందిన వ్యక్తి అని అన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613